


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 18-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 156 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పొరుగుదేశాలు పచ్చగాఉండాలి

### ఇరాన్‌తో పరస్పర ఒప్పందాలు
### ఉగ్రవాదం, అతివాదంతో పోరాడాలి
### భారత ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ : పొరుగు దేశాలు పచ్చగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ హసన్ రౌహానీతో ద్వైపాక్షిక చర్చల అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు.

భారత్-ఇరాన్ మధ్య 9 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. మోదీ, రౌహానీ సమక్షంలో ఎంఓయూలను ఇచ్చిపుచ్చుకున్నారు.

నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఇరాన్, భారతదేశం పరస్పరం గౌరవించుకుంటాయన్నారు. రౌహానీ నేతృత్వంలో ఇరు దేశాల సంబంధాలు బలోపేతమయ్యాయన్నారు. అనుసంధానతను విస్తరించాలని తాము ఆకాంక్షిస్తున్నామని, చాబహార్ నౌకాశ్రయం అభివృద్ధికి దోహదపడటానికి అనుమతించిన రౌహానీ దార్శనికతను మోదీ ప్రశంసించారు. ఆఫ్ఘనిస్థాన్ సురక్షితంగా, సౌభాగ్యవంతంగా ఉండాలని భారత్, ఇరాన్ కోరుకుంటున్నట్లు చెప్పారు.

తమ పొరుగు దేశాలు ఉగ్రవాద రహిత దేశాలుగా మారాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

ఇరాన్ అధ్యక్షుడు రౌహానీ మాట్లాడుతూ భారత్-ఇరాన్ సంబంధాలు వాణిజ్యం, దౌత్యం వంటివాటికి అతీతమైనవని పేర్కొన్నారు. ఆ సంబంధాలు చారిత్రాత్మకం, నాగరికతతో కూడినవన్నారు. భారతదేశంతో వ్యూహాత్మక సంబంధాలు ఉన్నాయని, మరీ ముఖ్యంగా రవాణా, ఇంధనం రంగాల్లో పటిష్ట బాంధవ్యం ఉందన్నారు. ఉగ్రవాదం, అతివాదంతో పోరాడాలని ఇరు దేశాలు నిర్ణయించాయన్నారు. ప్రాంతీయ సంఘర్షణలను దౌత్యం, రాజకీయ చొరవ ద్వారా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. చాబహార్ పోర్టు అభివృద్ధిని శ్లాఘించారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా తెరాస నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల రక్తదాన, వైద్య శిబిరాలతో పాటు ఇతర కార్యాక్రమాలు ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయాల్లోనూ కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొన్నారు.

**రాష్ట్రపతి, ప్రధాని శుభాకాంక్షలు**

కేసీఆర్‌కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు జీవితం గడపాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ ట్విటర్‌లో తెలంగాణ ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో కేసీఆర్ కలకాలం జీవించాలని ఈ సందర్భంగా ప్రధాని ఆకాంక్షించారు. రాష్ట్ర గవర్నర్ నరసింహన్ కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**ఆయుష్ హోమంలో పాల్గొన్న కవిత**

కేసీఆర్ జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డిలు దర్శించుకున్నారు. అనంతరం ఆయుష్ హోమంలో వీరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నేతలు హాజరయ్యారు.



### తెలుగుజాతికి అన్యాయం జరిగితే
## ఊరుకునేది లేదు

- రాష్ట్రానికి న్యాయం కోసమే భాజపాతో పొత్తు
- విద్యార్థులు మొక్కుబడిగా చదవొద్దు
- సాంకేతిక వినియోగంతో సంస్కరణలు సాధ్యం
- జేఎన్టీయూ భవనాలకు చంద్రబాబు శంకుస్థాపన

గుంటూరు: హేతుబద్ధతలేని విభజనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా నష్టపోయిందని, తెలుగు జాతికి అన్యాయం జరిగితే ఊరుకోబోమని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. రాష్ట్రానికి న్యాయం చేయాలనే భాజపాతో ఆ రోజు పొత్తుపెట్టుకున్నట్టు తెలిపారు. శనివారం ఆయన గుంటూరు జిల్లా కాకాని వద్ద రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న జేఎన్టీయూ భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం తరువాయి 2లో

## సమ్మిట్‌ల పేరుతో ప్రజాధనం వృధా చేస్తారా!?

- ఎంఓయూలు చేసుకున్న వారంతా వ్యాపారవేత్తలు కాదు
- సీఎం చేతిలో స్పీకర్ కీలుబొమ్మ .. ప్రత్యేక హోదా మా హక్కు
- కేంద్రం దిగిరాకపోతే రాజీనామాలు చేస్తాం
- వైకాపా నగర కార్యాలయ ప్రారంభోత్సవంలో విజయసాయి రెడ్డి



వార్త 7లో..

### మతంతో రాజకీయాలను
## ముడిపెట్టొద్దు

మతం వ్యక్తిగతం.. ప్రార్థనా విధానం

ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సంచలన వ్యాఖ్యలు



తిరువనంతపురం : మతమనేది వ్యక్తిగత విషయమని, ప్రార్థన చేసుకునేందుకు అదొక విధానమని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఉద్ఘాటించారు. మతంతో రాజకీయాలను ముడి పెట్టొద్దని హెచ్చరించారు.

కనకకున్ను ప్యాలెస్‌లో శ్రీ చితిర తిరుణల్ స్మారక సమితి శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు శ్రీ చితిర తిరుణల్ స్మారకోపన్యాసమిచ్చారు. రాజకీయాలు మతంలోకి, మతం రాజకీయాల్లోకి చొరబడకూడదన్నారు. మతమనే వ్యక్తిగతమని, అదొక ప్రార్థనా విధానమని చెప్పారు. అల్లా, జీసస్ క్రైస్ట్, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సాయిబాబా, అయ్యప్పస్వామి... ఇలా ఎవరినైనా తరువాయి 2లో

## రాజధానిలో ఐఐఎం పెడితేనే మేలు



- ఏయూలో పెడితే కొత్తదనమేముంది?
- రెండో రోజు మేధోమథనం సదస్సు
- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

హైదరాబాద్: జాతీయస్థాయి విద్యా సంస్థను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు అప్పటికే ఉన్న ఆంధ్రా విశ్వవిద్యాలయంలో పెట్టేస్తే కొత్తదనం ఏముంటుందని ప్రశ్నించారు జనసేన అధినేత పవన్‌కల్యాణ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన తరువాయి 2లో




## ఏపీ ప్రజలు కేంద్రంపై అసంతృప్తితో ఉన్నారు

- కేంద్రం ఇచ్చింది గోరంత.. పబ్లిసిటీ కొండంత
- విభజన చట్టంలోని అంశాలు అమలుచేయాల్సిందే
- పోరాటంతో సభను స్తంభింపజేస్తాం
- పవన్ ప్రయత్నాలను స్వాగతిస్తున్నాం
- ప్రజల పక్షాన ఉన్న వారికే మనుగడ
- అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాస్



విశాఖ సిటీః రాష్ట్ర విభజన అనంతరం నిర్వహించిన ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల హామీలు, విభజన చట్టంలోని అమలు చేసిన అన్ని అంశాలు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి అనుకూలంగా లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు కేంద్రంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని అవంతి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ శ్రీనివాస్ మాట్లాడుతూ విభజన చట్టంలోని పొందుపర్చిన ఏ ఒక్క అంశంపై కూడా కేంద్రానికే క్లారిటీ లేదని, ఎన్నికల్లో ప్రకటించిన ఒక్క హామీ కుడా అమలు చేయలేదని, ఇది కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు పరాకాష్ఠ అని ఎంపీ అవంతి దుయ్యబట్టారు.

మిత్ర పక్షంతో సమన్వయంగా ఉంటేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందనే ఒకే ఒక్క కారణంతో ఇంతకాలం వేచి చూశామని మా మంచి తనాన్ని అలుసుగా తీసుకోరాదని అవంతి హెచ్చరించారు. ఇప్పటికే కేంద్ర ప్రకటించిన ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, కడపలో స్టీల్ ప్లాంట్, విశాఖలో పెట్రో యూనివర్శిటీ, రాజధాని నిర్మాణానికి కావలసిన నిధులు, నెల్లూరు పోర్టు, పోలవరం నిర్వాసితుల నష్ట పరిహారం, విశాఖపట్నం - చెన్నై కారిడార్, విశాఖపట్నం - విజయవాడ మెట్రో ప్రాజెక్టుపై ఇంతవరకు ఇసుమంతైనా అమలుచేయలేదని ఈ హామీలన్నీ మార్చి 5లోపు తరువాయి 2లో

# ఆర్.ఐ.ఎన్.ఎల్ విశాఖ ఉక్కుకు ఉక్కురంగంలో ఉజ్వల భవిష్యత్

**-ఆర్.ఐ.ఎన్.ఎల్ సి.ఎం.డి మధుసూధన్**



గాజవాక: ఉక్కురంగంలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ (ఆర్.ఐ.ఎన్.ఎల్ విశాఖ ఉక్కుకర్మాగారం)కు ఉజ్వల భవిష్యత్ ఉందని సంస్థ సి.యం.డి మధుసూదన్ అన్నారు. ఉక్కు కర్మాగార వ్యవస్థాపక దినోత్సవాన్ని సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ఎన్నో సవాళ్ళను అధిగమించి ఉక్కు ఉత్పత్తి ఉత్పాదకలలో ఆగ్రగామిగా నిలిచిందన్నారు. రెండో దశ విస్తరణలో సిఓ, సిసిపి-5, బి.ఎఫ్-3, సింటర్‌ప్లాంట్-2, ఎస్.ఎం.ఎస్-2, డబ్యూ ఆర్.ఎం-2, ఎస్.టి.ఎం, ఎస్.బి.ఎం విభాగాలను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం విస్తరణ విభాగాలను పూర్తి చేసుకొని 3.2 మిలియన్ టన్నుల నుంచి 7.3 మిలియన్ టన్నుల సామర్ధ్యానికి చేరుకుందని, విస్తరణ విభాగంలో ఉత్పత్తి సామర్ధ్యం పెరిగిందన్నారు.

ఉక్కు ఉత్పత్తి ప్రగతిలో అన్ని కర్మాగారాలకంటే విశాఖ ఉక్కు కర్మాగారం ప్రగతి పదంలో దూసుకు పోతుందన్నారు. ఆదివారం జరగనున్న విశాఖ ఉక్కు కర్మాగారం వ్యవస్థాపక దినోత్సవంలో విశాఖ ఉక్కులో జవహార్‌లాల్ నెహ్రు అవార్డులకు ఎంపికైన 41మంది అధికారులకు, 41మంది ఉద్యోగులకు స్టీల్ ప్లాంట్ సి.యం.డి నగదుతోపాటు, ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు.

## చేపల చెరువుల అక్రమాలపై ఎంపిపి ఆగ్రహం

పెద్దాపురం : మండల పరిధిలో మత్స్యశాఖ ఆధీనంలో ఉన్న చేపల చెరువులలో జరుగుతున్న అక్రమాలపై ఎంపిపి గుడాల రమేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఆనూరు, కొండపల్లి, వాలుతిమ్మాపురం, ఆర్‌బి పట్నంలో ఉన్న చేపల చెరువులను లీజుదారులు, స్థానిక నాయకులతో కుమ్మకై అతి తక్కువ ధరకు దక్కించుకొని లక్షలు ఆర్జిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ విషయం కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదుచేసినట్లు ఎంపిపి తెలిపారు.

## 21న జెడ్పీ సమావేశం

విజయనగరం: జిల్లాలోని యువతీయువకులకు వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి ఇతర అంశాలపై అవగాహన కల్గించేందుకు ఇంటర్ డిస్ట్రిక్ యూత్‌ఎకేకసంజ్ ప్రోగ్రాంలో భాగంగా ఈనెల 21వ తేదీన జిల్లాలోని యువతీయువకులకు అనంతపురం, కడప జిల్లాలకు పర్యలన ఏర్పాటుచేశామని సెట్విజ్ కార్యనిర్వాహక అధికారి ఎం.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 20వ తేదీన జిల్లానుంచి 100 యువతీ యువకులను ఆర్టీసీ బస్సులో అనంతపురం బయలుదేరుతున్నారని తెలిపారు. 21నుంచి 23వ తేదీ వరకు ఈ పర్యటన పై రెండు జిల్లాల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఆ సందర్శనలో అక్కడి జీవనవిధానం, విద్య, ఉపాది, ఉద్యోగఅవకాశాలు, పరిశ్రమ అభివృద్ధి, సంస్కృతి, సాంప్రదాయాలు, వ్యవసాయం, పర్యాటకరంగం తదితర అంశాలపై అధ్యయనం జరుగుతుందని తద్వారా అవగాహన ఏర్పాడుతుందని తెలిపారు. అలాగే విజయనగరంలో జిల్లాలో ఆయా తేదీల్లో అనంతపురం నుంచి 50 యువతీయువకులు విజయనగరం జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు.

## చాపకుమార్ ఇకలేరు

విశాఖపట్నం : నగరంలోని వినియోగదారులకు ఉన్నతమైన సేవలందించి చెరగని ముద్ర వేసుకున్న కన్స్యూమర్ కౌన్సిల్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ అధ్యక్షులుగా పనిచేసిన చాప కుమార్ గత నెలరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి 10.55గం.లకు సెవెన్‌హిల్స్ హాస్పిటల్‌లో కన్నుమూశారు. స్వతహాగా విశాఖపట్నం పోర్టుట్రస్టులో ఉద్యోగం చేస్తున్న వీరు వినియోగదారులకు నిస్వార్థమైన సేవలందించాలనే ఉద్దేశంతో స్వచ్ఛంధంగా పదవీ విరమణ చేసి వినియోగదారుల సంస్థలో చేరి విశేషమైన సేవలందించి ఉద్యమనేతగా ప్రఖ్యాతిగాంచారు. వీరికి భార్య ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. రైల్వే న్యూకాలనీ సుబ్బలక్ష్మినగర్‌లో గల వారి స్వగృహం నుండి అంతిమయాత్ర ప్రారంభమై కాన్వెంటు జంక్షన్‌లో గల స్మశానవాటికలో ముగిసింది. అనంతరం వారి కుమారులు అంత్యక్రియలు నిర్వహించారు.

వీరు వినియోగదారులకు చేసిన సేవలకు గాను అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు మరియు అప్పటి భారత ప్రధాని దివంగత పి.వి.నరసింగరావు చేతులు మీదుగా అవార్డులు పొందారు.

వీరి భౌతికకాయాన్ని స్థానికులు మరియు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ ఛైర్మన్ వంకాయల సన్యాసిరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, శ్రీకన్య థియేటర్ అధినేత కె.అప్పలరాజు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు సందర్శించి ఘననివాళులు అర్పించి వారు వినియోగదారులకు చేసిన సేవలను కొనియాడారు.

**మొదటి పేజీ తరువాయి**

## పొరుగుదేశాలు పచ్చగాఉండాలి

అమలు పర్చాల్సిందేనని, లేనియెడల మా పోరాటం తీవ్రతరం చేసి సభను స్తంభింపజేస్తామని అవంతి శ్రీనివాస్ కేంద్రాన్ని హెచ్చరించారు. కేంద్రమిచ్చిన నిధులపై లెక్కలు తేల్చాలని రాష్ట్రానికి చెందిన కొంతమంది భాజపా నాయకులు మీడియా ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం పంపిన ప్రతీ ఒక్క రూపాయి రాష్ట్ర అవసరాల కోసమే ఖర్చు చేస్తున్నామని అన్నారు. తెలుగు ప్రజలు చాలా తెలివైనవారని, ప్రజల పక్షాన ఉండి ప్రజలకు మేలు చేసిన వారికే రాబోవు కాలంలో మనుగడ ఉంటుందని, లేకుంటే ప్రజాతిరుగుబాటుకు తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన జెఎఫ్‌సిని తాము స్వాగతిస్తున్నామని, జెఎఫ్‌సీలో సీనియర్ నాయకులు, మేధావులు, ప్రజా సంఘాల మద్దతుతో పవన్ రాష్ట్రానికి లబ్ధిచేకూరే విధంగా విధి విధానాలు చేయాలని కోరుతున్నట్లు ఆయన తెలియజేశారు.

## తెలుగుజాతికి అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

జేఎన్టీయూ భవనాల నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. విభజన హామీలను నెరవేర్చాలని కోరుతూ తాను 29 సార్లు దిల్లీకి వెళ్లినా.. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సరైన కేటాయింపులు లేవన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామాలన్నింటినీ నెరవేర్చాల్సిందేనని డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రాలతో సమానంగా ఎదిగేవరకు న్యాయం చేయాలని కోరారు. ఆ రోజు ఇచ్చిన హామీలన్నంటినీ నెరవేర్చాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నట్టు పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అందరి సహకారంతో రాష్ట్ర హక్కులను సాధించుకోవాలన్నారు. పార్లమెంటులో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాల్సిందేనని సీఎం అన్నారు.

**కేంద్రం ఏం ఇచ్చిందో చర్చకు సిద్ధం..**

రాష్ట్రానికి కేంద్రం ఏం ఇచ్చిందో చర్చకు సిద్ధమని చంద్రబాబు ప్రకటించారు. తెలుగు జాతికి అన్యాయం జరిగితే ఎలాంటి త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. ఇలాంటి కీలక సమయంలో కొందరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇంకొందరు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, మరికొందరు అకౌంట్స్ అడుగుతున్నారని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడిని కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

**మొక్కుబడిగా చదవొద్దని విద్యార్థులకు సీఎం సూచన**

విద్యార్థులు మొక్కుబడిగా చదువుకోవడం మంచిది కాదని సీఎం అన్నారు. తరగతి గదుల్లో చదువుకుని క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు రాబెట్టాలని సూచించారు. శనివారం ఆయన తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్టు చెప్పారు. విద్యార్థులు అభ్యసించిన చదువు మన సమాజానికి ఉపయోగపడితేనే అది సార్థకత అవుతుందన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తి కాదు.. విద్యే ముఖ్యమని స్పష్టంచేశారు. వారు ఎంత సంపాదించి ఇచ్చినా చదువు, జ్ఞానం లేకపోతే అదంతా వృథాగానే మిగిలిపోతుందని సీఎం వివరించారు. ప్రపంచంలో పిల్లలు, యువత అధికంగా ఉండే దేశం భారత్ అని అన్నారు. 20 ఏళ్ల కంటే ముందే తాను ఐటీకి ప్రాధాన్యం ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. సాంకేతిక వినియోగంతోనే మరిన్ని సంస్కరణలు సాధ్యమవుతాయన్నారు. రాష్ట్ర విభజనతో అన్ని విధాలా ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.

## మతంతో రాజకీయాలను ముడిపెట్టొద్దు

ప్రార్థించుకోవచ్చునన్నారు. వసుధైక కుటుంబంపైనా, అందరినీ సమానంగా చూడాలన్న దేశ ఆత్మపైనా విశ్వాసం ఉంటే కుల, మతాల ఆధారంగా ఎవరినైనా ఎలా వివక్షకు గురి చేయగలరని ప్రశ్నించారు. కులం పేరుతో దేవాలయాలను మూసేయడం పూర్తిగా తప్పు అన్నారు. అటువంటి చర్యలు ధర్మానికి, మన దేశ దార్శనికతకు విరుద్ధమన్నారు.

## రాజధానిలో ఐఐఎం పెడితేనే మేలు

హామీలు, నిధుల కేటాయింపుపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంయుక్త నిజనిర్ధారణ కమిటీ (జేఎఫ్‌సీ)ని ఏర్పాటు చేసి మేధోమథనం చేస్తున్న సంగతి తెలిసిందే. రెండో రోజు కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య, ఏపీ మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు, మాజీ ఐఏఎస్ అధికారి చంద్రశేఖర్‌లతో కూడిన నిజ నిర్ధారణ కమిటీ విభజన హామీల అమలుపై సమావేశంలో చర్చిస్తోంది. అమరావతిలో ప్రైవేటు కళాశాలలకు 200 ఎకరాల స్థలం లభించింది కానీ, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో స్థాపించాల్సిన ఐఐఎంకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని కేటాయించలేదని, ఇప్పుడున్న ఆంధ్రా విశ్వవిద్యాలయంలోనే ఐఐఎంను నడుపుతున్నారని పవన్‌కల్యాణ్ అన్నారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలు, పోలవరం, ప్రత్యేక ప్యాకేజీ సహా రాజధానిపై జేఎఫ్‌సీ అధ్యయనం చేస్తోంది. వారం రోజుల్లో వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతామని చెబుతోంది.

## ప్రకృతి విధానంలో సాగు చేయడం రైతులకు మేలు



ఆలమూరు : ప్రకృతి విధానంలో రైతులు సాగుచేయడం ఎంతో మేలు అని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సిహెచ్.కె.వి. చౌదరి అన్నారు. స్థానిక సహాయ సంచాలకుల కార్యాలయంలో శనివారం ఆత్మ ఛైర్మన్ నూని వీర్రాజు అధ్యక్షతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో వర్కుషాపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎడిఏ చౌదరి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో రైతులు తీసుకోవలసిన మెళుకవలు తూటుకాడ కషాయం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం తయారీ, వాటి ఉపయోగాలు గురించి తెలియజేసి వరిలో వచ్చు తెగుళ్లు, పురుగులపై రైతులకు అవగాహణ కల్పించారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఓ.రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు సూపర్ నేపియర్ పశుగ్రాసం పెంపకం, కడకనాథ్ కోడియొక్క ఉపయోగా లు, పశువులకు వ్యాపించే వ్యాధులునివారణ చర్యలు గురించి తెలియజేసారు. అనంతరం ఆలమూరు బ్లాకు పరిధిలోని వ్యవసాయ ప్రదర్శన క్షేత్ర రైతులకు కషాయాలు, తూటికాడ కషాయం, అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం కిట్లను ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), ఆత్మ ఛైర్మన్ నూని వీర్రాజులు చేతులు మీదుగా పంపిణీ చేసారు.

## పంచాయతీల ఆధ్వర్యంలో జరిగే ఉపాధి పనులకు జిఎస్‌టి చెల్లించాల్సిన పనిలేదు

**- కాంట్రాక్టర్లు చేసే పనులకు 1శాతం టాక్సు వసూలు చేయాలి : వాణిజ్య పన్నుల సంయుక్త కమిషనర్**
**- జిల్లాలో ఇంజనీరింగ్ శాఖల అధికారులకు జిఎస్‌టిపై అవగాహన కల్పించాలి : జె.సి. శ్రీకేష్‌లత్కర్**



విజయనగరం : గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో జరిగే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులు, ఇతర గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులకు ఎలాంటి జి.ఎస్.టి. పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని వాణిజ్య పన్నులశాఖ సంయుక్త కమిషనర్ ఎన్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. జి.ఎస్.టి. చట్టంలోని 243(జి) నిబంధన ప్రకారం పంచాయతీలు, మునిసిపాలిటీలు తదితర స్థానిక సంస్థల్లో ఆయా సంస్థల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు పన్ను మినహాయింపు వుంటుందన్నారు. అదే పనులను కాంట్రాక్టర్లు నిర్వహించినట్లయితే వారికి చెల్లించే బిల్లులో ఒక శాతం జి.ఎస్.టి. పన్ను కింద మినహాయించాల్సి వుంటుందన్నారు. ఈ పన్ను వసూలు కోసం అన్ని పంచాయతీలు జి.ఎస్.టి. చట్టం కింద టాక్స్ వసూలుచేసే వారిగా నమోదు కావలసి వుంటుందన్నారు. ఆయా పంచాయతీలు టాన్ లేదా పాన్ నెంబరు కూడా కలిగి వుండాలని చెప్పారు. జి.ఎస్.టి. కింద సంస్థల నమోదుకోసం జిఎస్‌టి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులకు, సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులకు ఏమైన సందేహాలుంటే తమ శాఖలో హెల్ప్‌డెస్క్ నిర్వహించే ఉద్యోగి భానుమూర్తిని 08922 224117 ఫోన్ నెంబరులో సంప్రదించాలని కోరారు. జిఎస్‌టిసెల్‌విజెడ్‌ఎం ఎట్ జిమెయిల్.కామ్ అనే మెయిల్ అడ్రసు ద్వారా కూడా తమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు.ఉపాధి పనులకు సంబంధించి జి.ఎస్.టి. చెల్లింపుపై సర్పంచ్‌లు, ఇంజనీరింగ్ శాఖల అధికారుల్లో వున్న సందేహాల నివృత్తికోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ ఒక సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఇ.ఓ.పి.ఆర్.డి.లు పాల్గొన్న యీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ మాట్లాడుతూ ఉపాధి పనులు నిర్వహించే ఇంజనీరింగ్ శాఖలకు దీనిపై అవగాహన కలిగించాల్సి వుందన్నారు. ఆయా అధికారులకోసం పంచాయతీరాజ్ శాఖ ఒక వర్క్‌షాప్ నిర్వహించాలన్నారు.

## ఫిషింగ్ హార్బర్‌లో బోటు దగ్ధం

### రూ.30లక్షల మేరకు ఆస్థి నష్టం



విశాఖపట్నం: నగరంలోని ఫిషింగ్ హార్బర్‌లో నిలిచి వున్న బోటు శనివారం దగ్ధమైంది. వేటకు వెళ్లి వచ్చిన బోటుకు ఫిషింగ్ హార్బర్‌లో మరమ్మత్తులు నిర్వహిస్తుండగా అగ్ని ప్రమాదం సంభవించి బోటు పూర్తిగా దగ్ధమైంది. వాసుపల్లి పోలీసుకు చెందిన ఎం.ఎం.1133 బోటు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో వెల్డింగ్ పనులు చేస్తున్న కిరణ్(22) గాయపడ్డాడు. వేటకు వెళ్లి శుక్రవారమే సరకుతో బోటు తీరానికి చేరుకుందని, బోటు ఓనర్ వాసుపల్లి పోలీసు తెలిపారు. వెల్డింగ్ పనులు చేపడుతుండగా బోటులో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. బోటులో 1500 లీటర్ల డీజిల్ ఉందని, దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి, బోటు పూర్తిగా ధ్వంసమైందన్నారు. సుమారు రూ.30 లక్షలు నష్టం వాటిల్లిందన్నారు. సకాలంలో అగ్నిమాపకశాఖ అధికారులు వచ్చి, మంటలు ఆర్పడంతో పెనుప్రమాదం తప్పింది. ఒక ద్విచక్రవాహనం కూడా దగ్ధమైంది.

## రూ. 2.97 కోట్లతో ఆత్కూరు, ముత్యాలంపాడు, చెరువు మాధవరం ఎత్తిపోతల పథకం పనులు

**- కులం, మతం, పార్టీలకు అతీతంగా అందరు కలసి ఉంటే నాకు సంతోషం**
**- నియోజకవర్గంలో సుమారు 10 వేల ఇళ్ల పట్టాలు**
**- ఆత్కూరు ఇళ్ల పట్టాల పంపిణీలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పునరుద్ఘాటన**

జి.కొండూరు : అటవీ విస్తరణ లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందని ఇందుకు కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని అందరం అభినందించాలి ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. 29 రాష్ట్రాల్లో అటవీ భూభాగంలో అత్యధికంగా మొక్కలు పెంచినందుకు ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానం లో ఉందని మన పరిసరాల్లో కూడా ఒక్కొక్కరూ కనీసం 3 నుండి 5 మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం మండలంలోని ఆత్కూరు, వెంకటాపురం గ్రామాలకు సంబంధించిన (135+9) 148 ఇళ్ల పట్టాలను మంత్రి ఉమా పంపిణీకి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలంలో 412, మైలవరంలో 1655 జి.కొండూరు లో 2309, ఇబ్రహీంపట్నంలో 2745 పట్టాలు వెరసి 6697 సిద్ధం చేసినట్లు ఇంకా విజయవాడ రూరల్ మండలంతో కలిపి సుమారు 10 వేల పట్టాలి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఇంటి పట్టా ఖరీదు 5 లక్షల నుండి 10 లక్షల ఖరీదు చేస్తుందని, ఇంత విలువైన స్థలాలు దశాబ్దాలుగా మీకు రాలేదని మంత్రిమండలి సమావేశంలో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లగానే అన్ని రెగ్యులరైజ్ చేసి ఇవ్వమని స్పష్టం చేసారని తెలిపారు.రూ. 2.97 కోట్ల తో చెరువు మాధవరం గ్రంధివాని చెరువుకు ఆత్కూరు హెచ్. ముత్యాలంపాడు గ్రామాల్లోని రెండు ఊరు చెరువు, అక్కుల చెరువు, సావరాల చెరువుల కింద 1066 ఎకరాలు పూర్తి సాగు లోకి తెచ్చి రైతులను ఆదుకుంటామని తెలిపారు.

**రైతురథం పంపిణీ**

మండలంలోని వెల్లటూరు గ్రామానికి చెందిన పచ్చిగోళ్ల కొటేశ్వరరావుకు చంద్రన్న రైతురథం శనివారం నాడు ఆత్కూరు గ్రామంలో మంత్రి ఉమా అందజేశారు







**సాయిగణపతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు**

## ఉక్కు ఫ్యాక్టరీ సందర్శన



భీమునిపట్నం : ఆనందపురం మండలం గిడిజాలలో గల సాయిగణపతి ఇంజనీరింగ్ ఇఇఇ విభాగం విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో భాగంగా శనివారం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించారు. సందర్శనలో భాగంగా వారు విశాఖ స్టీల్‌ప్లాంట్ మ్యూజియంలో గల స్టీల్‌ప్లాంటు కోక్ ఓవెన్, బ్లాస్ట్ ఫర్నేస్ వంటి వర్కింగ్ మోడల్స్‌ను, శిక్షణాధికారుల సమక్షంలో సందర్శించారు. వర్కింగ్ మోడల్స్‌ను గూర్చి, మరియు యంత్రాల పనితీరును గురించి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సిహెచ్.వి.సోమయాజులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన స్టీల్‌ప్లాంటు విజయాలు మరియు లక్ష్యాలను వివరించారు.

ఈ సందర్శనలో విద్యార్థినీ, విద్యార్థులు, ఇఇఇ విభాగాధిపతి గాయత్రి, అధ్యాపకులు పి.జానీఖాన్, సిహెచ్.ఎ.ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్శనను ఏర్పాటు చేసిన కళాశాల కరస్పాండెంట్ ఎస్.వేణుగోపాల్, ప్రిన్సిపాల్ డా.జాషువా జయప్రసాద్‌కు విద్యార్థులు తమ ధన్యవాదాలు తెలిపారు.

అన్ని విభాగాల విద్యార్థులు పారిశ్రామిక సందర్శనల ద్వారా ప్రస్తుత పరిశ్రమలను అవగతం చేసుకుని ఉద్యోగావకాశాలను పెంచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# విశిష్ట శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు .. ఐజియు స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం**



ఆంధ్రవిశ్వవిద్యాలయం : విద్యార్థులు విశిష్ట శాస్త్రవేత్తలుగా ఎదగాలని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఏయూలో శనివారం ఐజియు స్టూడెంట్ చాప్టర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఎర్త్, ఓషన్, ఎట్మాస్ఫియరిక్ సైన్స్‌లలో ఏయూ ఎంతో ప్రగతి సాధించిందన్నారు. ఏయూ పూర్వవిద్యార్థులు దేశ వ్యాప్తంగా పలు సంస్థలను, వ్యవస్థను నడిపించే స్థాయికి ఎదిగారన్నారు. ఐజియూ ఏయూ శాఖ తమ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.

విభాగాధిపతి ఆచార్య పి.రామారావు మాట్లాడుతూ 1949లో ఏయూ జియోఫిజిక్స్ విభాగం ప్రారంభం అయిందన్నారు. ఐజియు గౌరవకార్యదర్శి డాక్టర్ కలాచంద్ సేన్ మాట్లాడుతూ ఆలోచనలను పంచుకోవడానికి, విద్యార్థులు, శాస్త్ర వేత్తల మధ్య అనుసంధానింపచేయడానికి ఐజియూ పనిచేస్తుందన్నారు. ఐజియూ చీఫ్ ఎడిటర్ డాక్టర్ పి.ఆర్ రెడ్డిని ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, ఐజియు అద్యక్షులు డాక్టర్ శైలేష్ నాయక్, తదితరులు ప్రసంగించారు. అనంతరం డాక్టర్ శైలేష్ నాయక్ టువర్డ్స్ అండర్‌స్టాండింగ్ ఆఫ్ ట్రిగ్గర్డ్ ఎర్త్‌క్వేక్స్ అంశంపై, డాక్టర్ పి.ఆర్ రెడ్డి 'గ్రోవింగ్ ఇంపార్టెన్స్ ఆఫ్ ఎర్త్ సిస్టమ్ సైన్స్ ఆన్ ఎన్‌హేన్సింగ్ ద క్వాలిటీ ఆఫ్ లైఫ్ ఆన్ ద ఎర్త్' అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ విశ్రాంత ఆచార్యులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీల అభివృద్ధికి డ్రెయిన్స్ పునరుద్ధరణ

**ప్యాలెస్ పార్కుకు శంకుస్థాపన**
**రూ. 14 కోట్లతో పునరుద్ధరణ పనులు**
**రూ. 1.50 కోట్లతో పార్కుల అభివృద్ధికి చర్యలు**
**స్పెషల్ పర్పస్ వెహికల్ ఎస్.పి.వి. ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు**
**పార్లమెంట్ సభ్యులు డా॥ కంభంపాటి హరిబాబు**



విశాఖ సిటీ : స్మార్ట్ సిటీల అభివృద్ధిలో డ్రెయిన్స్ పునరుద్ధరణ, ప్యాలెస్ పార్కులకు పార్లమెంట్ సభ్యులు డా॥ కె.హరిబాబు శనివారం శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.14 కోట్లతో స్మార్ట్ సిటీ మేజర్ డ్రెయిన్లు, కాలువల పునరుద్ధరణ, రూ.1.50 కోట్లతో డచ్ అపార్టుమెంట్, ప్యాలెస్ లే అవుట్ పార్కులను సకాలంలో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని పేర్కొన్నారు. 17, 18, 19వ వార్డులలో రజక వీధి, మధుర వీధులలో డ్రెయిన్లు పార్కుల అభివృద్ధికి స్మార్ట్ సిటీస్ మిషన్ ద్వారా ఏర్పాటు చేయడానికి ఎస్.పి.వి. (స్పెషల్ పర్పస్ వెహికల్) ద్వారా చర్యలు తీసుకోవడం అభిలషణీయమని వెల్లడించారు. ఈసందర్భంగా నిర్దేశించిన ఆరు నెలల్లో నాణ్యతాపరంగా నిర్మాణాలు పూర్తయ్యేటట్లు చూడాలని కోరారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చొరవతో శంకుస్థాపన గావించడం ముదావహమని పేర్కొన్నారు. శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ ఆకర్షణీయ నగరంగా విశాఖ రూపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఎస్.ఇ. పల్లంరాజు, ఇ.ఇ.లు మహేష్, సుధాకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

# ఫిబ్రవరి 19న చలో విద్యుత్ సౌధ



విశాఖపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్‌రేట్ విధానం రద్దుచేయాలని ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 19న "చలో విద్యుత్ సౌధ" పేరుతో విజయవాడకు తరలి రావాలని రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక (జెఎసి) నాయకుడు ప్రసాద్ కార్మికులకు పిలుపునిచ్చారు శనివారం ఉదయం ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ ఆఫీస్ (గ్రీన్‌పార్కు ఎదురుగా) ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, జెఎస్‌సి నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమానవేతనం, ఉద్యోగ భద్రత, పీస్‌రేటు, థర్డ్‌పార్టీ విధానం రద్దు, దశలవారీగా కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం, ప్రమాదాల్లో మరణించిన వారికి 20 లక్షల రూ॥లు నష్టపరిహారం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 19వ తేదీన "ఛలో విద్యుత్ సౌధ" (విజయవాడ) కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. మన రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే ఫిబ్రవరి 20 నుండి నిరవధిక సమ్మెకు దిగుతామని తెలియజేసారు. ఈ ధర్నాలో మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు వి.వి.సత్యన్నారాయణ, టి.పరుశురాం, ఎస్.శ్రీహరి, రాము, రాజు, సంతోష్, ప్రవీణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిఐ, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ

## మొండి వ్యతిరేకతకు

# పోరాటమే శరణ్యం

విశాఖపట్నం : కేంద్ర బిజెపి ప్రభుత్వం డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిసిఐ), విశాఖ స్టీల్‌ప్లాంట్‌ల ప్రైవేటీకరణను మొండిగా అమలు చేయాలని ప్రయత్నిస్తున్నదని, ఇందుకు నిరసనగా ఐక్య పోరాటాలతో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని సిఐటియు గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు హెచ్చరించారు.

శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న జాతీయ ప్రభుత్వరంగ స్టీరింగ్ కమిటీ నాయకుల సమావేశం విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 19వ తేదీ సాయంత్రం 5గంటలకు రైల్వేస్టేషన్ నుండి భారీ ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. ఫిబ్రవరి 18, 19 తేదీలలో ప్రభుత్వరంగ కార్మిక నాయకుల నిరాహరదీక్ష చేయనున్నట్లు తెలిపారు.

బిజెపి కేంద్ర ప్రభుత్వం మొండిగా డిసిఐ, స్టీల్‌ప్లాంట్ల ప్రైవేటీకరణ అనుకూల ప్రయత్నాలు కొనసాగిస్తే కార్మిక పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.

విశాఖపట్నంలో జరిగే జాతీయ పబ్లిక్ సెక్టార్ స్టీరింగ్ కమిటీ సమావేశానికి దేశంలోని కీలక ప్రభుత్వరంగ ట్రేడ్ యూనియన్ నాయకులు హాజరవుతున్నారన్నారు. స్టీల్, కోల్, ఆయిల్, పోర్ట్, బిఎస్ఎన్ఎల్, కేరళ, ఒరిస్సా, అస్సాం, జార్ఖండ్, బెంగుళూరు, హైదరాబాద్ ఆధారిత ప్రభుత్వరంగ ట్రేడ్ యూనియన్ నాయకులంతా ఈ సమావేశానికి హాజరుకానున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో విశాఖ పోర్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు విఎస్.పద్మనాభరాజు, సిఐటియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు సిహెచ్.నరసింగరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఆర్ఆర్‌బి ఉద్యోగాల పరీక్షలకు ఉచిత అవగాహన సదస్సు

అనకాపల్లి : ఆర్ ఆర్ బి (రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు)-ఏఎల్‌పీ, టెక్నీషియన్లు, గ్రూపు-డి పోస్టులకు జరుగు పోటీ పరీక్షలకు ఉచిత అవగాహన సదస్సు ఆదివారం ఉదయం 9 గంటలకు అనకాపల్లిలోని శ్రీ గౌరీ గంథాలయంలో జరుగుతుందని గ్రంథాలయం కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, ప్రొగ్రాం కన్వీనర్ మళ్ల బాపునాయుడు సంయుక్త ప్రకటనలో తెలిపారు. 75 ఏళ్ల ఘన చరిత్ర కలిగి ఎంతో మందికి విజ్ఞానాన్ని అందిస్తూ ఉపాధి శిక్షణా కేంద్రంగా పేరొందిన శ్రీ గౌరీ గ్రంథాయం ఆధ్వర్యంలో వరుణ్ స్టడీ సెంటర్ (విశాఖపట్నం) సహకారంతో ఈ సదస్సు జరుగుతుందన్నారు. సదస్సులో రీజనింగ్, అర్థమెటిక్, జనరల్ అవేర్‌నెస్, కరెంట్ అఫైర్స్, జనరల్ సైన్స్, ట్రేడ్ సబ్జెక్టులు మొదలగు అంశాల గురించి ప్రాథమిక సమాచారం వివరించడం జరుగుతుందన్నారు. గత పోటీ పరీక్షల 'కొన్ని' ప్రశ్నాపత్రాలు ఉచితంగా అందజేస్తామన్నారు. సదస్సుకు విశిష్ట అతిథులుగా వరుణ్ స్టడీ సెంటర్ డైరక్టర్, జనరల్ అవేర్‌నెస్ లెజండ్, పి.అప్పలనాయుడు, పోటీ పరీక్షల శిక్షకులు కె.రాజేష్, వెంకటేష్ హాజరవుతారు. త్వరలో 91,502 వివిధ స్థాయిల రైల్వే ఉద్యోగాలను కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయనున్న నేపథ్యంలో పోటీ పరీక్షలకు నిరుద్యోగులంతా సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. పరీక్షల్లో విజయం సాధించేందుకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులంతా అవగాహన సదస్సుకు హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. వివరాలకు 92471 87355, 92471 66511లను సంప్రదించాలని ఆ ప్రకటనలో వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు

విశాఖపట్నం : ఆది, సోమవారాల్లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం శాఖ 2018 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఒక ప్రకటనలో తెలియజేసింది. సీతమ్మధారలోని నార్ల వెంకటేశ్వరరావు భవన్‌లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది.

సభ్యత్వ నమోదుతో పాటు గుర్తింపు కార్డుల పంపిణీ కూడా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ గంట్ల శ్రీనుబాబు హాజరు కానున్నారు.

ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సభ్యత్వ నమోదు, గుర్తింపు కార్డుల పంపిణీ కార్య క్రమంలో పాల్గొనవలసిందిగా ఏపీడబ్ల్యూ జేఎఫ్ నగర శాఖ అధ్యక్షులు పి.నారాయణ్ ఒక ప్రకటనలో కోరారు.

# పరీక్షా కేంద్రం ఏర్పాటుకు వినతి



అనంతగిరి : అనంతగిరి జూనియర్ కళాశాలలో సెంటర్ కొరకు ప్రిన్సిపాల్‌తో చర్చిస్తున్న స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ భుర్జ లక్ష్మీ. స్థానిక పరీక్షా కేంద్ర ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఇది వరకు అనంతగిరి మండల కేంద్రంలో పరీక్ష కేంద్రం ఉండడంవలన విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ఉండేవారని కనుక అనంతగిరిలో మరల పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులను ఆమె కోరారు.

## పరవాడ ప్రభుత్వకార్యాలయాలకు పవర్ గ్రిడ్ చెత్తబుట్టలు వితరణ




పరవాడ : స్వచ్ఛ్ భారత్ ల్ బాగంగా ఉక్కు నగరం లో గల పవర్ గ్రిడ్ సి ఎస్ ఆర్ లో బాగంగా మండలం లోని పలు ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రభుత్వపాఠశాలకు, పోలీస్ స్టేషన్,ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికీ, తాహాశీల్థార్ కార్యలయానికి సుమారు రూ3 లక్షల విలువ చేసే 15 జతల చెత్త బుట్టలను శనివారం పవర్ గ్రిడ్ యాజమాన్యం వితరణ చేసారు.ఈ కార్యక్రమం లో పరవాడ డిప్యూటితహశీల్దార్ శ్యామ్ కుమార్, ఆర్ ఐ లు, పైడిరాజు, భాగ్యలక్ష్మి, భరణికం వి.ఆర్ .ఓ బిహెచ్ తులసిరావు, గోర్లివానిపాలెం వి.అర్.ఒ.నవీన్, పవర్ గ్రిడ్ ఎజిఎమ్ కె.బాలనారయణ,హెచ్ ఆర్ ఎ జి ఎమ్ బి ఎస్ ఆర్ మూర్తి, సీనియర్ అసిస్టేంట్ ఈ.తాతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ద్వారా యువతలో సామాజిక బాధ్యత



సాగర్‌నగర్ : భారత ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ద్వారా యువతలో సమాజం పట్ల బాధ్యత పెరుగుతోందని ముఖ్యంగా తరగతి గదులను వీడి వివిధ వర్గాల ప్రజలను కలుసుకుని వారి ఇబ్బందులను అర్థం చేసుకునే అవకాశం ఏర్పడుతోందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక పిఅండ్‌టి కాలనీలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో శనివారం తేది: 17-02-2018 న ఎన్ఎస్ఎఫ్ ప్రత్యేక శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఎన్ఎస్ఎస్ యువతకు ఒక మార్గంగా ఉపయోగపడుతోందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సేవలో గీతం విద్యార్థులు ముందంజలో ఉన్నారని, దాదాపు రెండు వేల మందికి పైగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా పని చేస్తున్నారని తెలిపారు. పాఠశాలలను దత్తతకు స్వీకరించి వివిధ వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, కంప్యూటర్ విద్య వంటివి ప్రశంసనీయంగా అమలు చేస్తున్నారని తెలిపారు. దాదాపు వందకు పైగా వలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ స్వామి మాట్లాడుతూ నగరంలో దాదాపు 10 కి పైగా పాఠశాలలను గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు దత్తతకు స్వీకరించి ఏటా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రామ్‌ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఎస్.వి.జి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతం 'వర్సిటీ రీసెర్చి అడ్మిషన్లు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, సైన్స్, మేనేజ్‌మెంట్, అంతర్జాతీయ వాణిజ్యం, లా విభాగాలలో ఎంఫిల్, పిహెచ్‌డిలకు 2018-19 సంవత్సరానికి గాను ఆసక్తి గల అభ్యర్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు. ఫుల్‌టైమ్ పిహెచ్‌డి ప్రవేశం పొందే వారికి రీసెర్చి ఫెలోషిప్‌లు, అసిస్టెంట్‌షిప్‌లలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు గీతం వెబ్‌సైట్ www.gitam.edu ద్వారా మార్చి 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన

రోలుగుంట : రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతుందని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని వైసిపి రైతు సంఘం రాష్ట్ర విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి అన్నారు. శనివారం మండలంలో జానకిరాంపురం ఆవరణలో ఉన్న పామాయిల్ తోటలో వైసిపి బూత్ కమిటీపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో నాగిరెడ్డి మాట్లాడుతూ రైతులకు వారు పండించిన పంటలు గిట్టుబాటు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయనన్నారు. మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వస్తే గ్రామ సచివాలయం పేరుతో నిరుద్యోగ యువకులకు పదవులు కట్టబెట్టే పథకాన్ని అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కళ్యాణి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రుద్రి, మండల నాయకులు మాజీ ఎంపిపి శెట్టి సత్యనారాయణ, సర్పంచ్ గొర్లె చెల్లమ్మనాయుడు, శ్రీనివాసరావు, మడ్డు అప్పలనాయుడు, భాస్కరరావు పాల్గొన్నారు.

# అమర్ నాథ్ మాటలను ఖండించిన జిల్లా టి.డి.పి రూరల్ మహిళాధ్యక్షురాలు



భీమునిపట్నం : పదవులు కోసం పార్టీ ని మార్చిన మీరు కాదా 420,840 అనీ విశాఖ రూరల్ తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి అన్నారు. వైఎస్సార్ సిపి నాయకులు గుడివాడ అమర్నాధ్ రాష్ట్రంలో సి.ఎం చంద్రబాబు 420, జిల్లా లోగంటా శ్రీనివాసరావు 840 అన్న అమర్ నాధ్ మాటలను ఆమె ఖండించారు. పదవులకోసం పార్టీలు మార్చిన నీవు 420 కాదా అని తెలిపారు. రానున్న ఎన్నికల లో 420 ఎవరో,మంచి వారు ఎవరో ఓట్ల ద్వారా ప్రజలే బుద్ది చెపుతారనీ అన్నారు. సీ.ఎం పదవిలో ఉన్న అంతటి వ్యక్తి ని ఏవిధంగా గౌరవం ఇవ్వాలో తెలియని నీకు ఆయన గురించి మాటలాడే హక్కు లేదని అన్నారు. పదవులు కోసం గంటా పార్టీ లు మారారనీ అన్నావే మరి నీవు ఎందుకు పదవులు కోసం పార్టీ మారావు అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికే ప్రజలు ఎవరు మోసగాళ్ళో ఎవరు మంచి వారో గ్రహించారని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో కార్యవర్గసభ్యులు లక్ష్మీ, విమల,సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## తీర్పుతో ఊరట

కావేరీలోకి తగినంత నీరు చేరనప్పటికీ, తమిళనాడుకు నీరు విడుదల చేయాలనడం భావ్యం కాదని కర్ణాటక ప్రభుత్వం వాదించింది. ట్రిబ్యునల్ అవార్డులు, చట్టాలు అన్ని పక్షాలకు న్యాయం చేయాలె. ప్రజలు తమకు అన్యాయం జరిగిందని భావిస్తే, ఎంత బలమైన చట్టాలైనా అమలుచేయడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు కర్ణాటకకు ఊరట కలిగించడం వల్ల, తమిళనాడుకు మిగతా 177.2 టీఎంసీల జలాలు విడుదల చేస్తుందనే భరోసా ఏర్పడుతున్నది. కావేరీ జలాల పంపకం వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కర్ణాటకకు ఊరట కలిగిస్తున్నది. అయితే కావేరీ జల వివాద ట్రిబ్యునల్ కేటాయింపు విధానాన్ని న్యాయస్థానం దాదాపుగా ఆమోదించడం వల్ల తమిళనాడుకు కూడా భారీ నష్టం కలిగించినట్టు కాదు. 2007లో వచ్చి న ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి కర్ణాటక 192 టీఎంసీల (అడుగుల) నీరు వదలాల్సి ఉంది. కాగా, సుప్రీంకోర్టు తాజాగా కర్ణాటకకు తమిళనాడు వాటా నుంచి 14.75 టీఎంసీలు కేటాయించింది. దీంతో ఇక కర్ణాటక బిల్లిగుండ్లు ప్రాజెక్టు నుంచి మెట్టూరు డ్యామ్‌కు 177.2 టీఎంసీలు వదలాల్సి ఉంటుంది. మొత్తంగా చూస్తే కావేరీ జలాల నుంచి తమిళనాడు గతంలో 419 టీఎంసీల కేటాయింపు ఉండగా, ఇప్పుడు కొంచెం తగ్గి 404.25 టీఎంసీలు పొందుతుంది. కేరళకు 30 టీఎంసీలు, పుదుచ్చేరికి ఏడు టీఎంసీల కేటాయింపు యథాతథంగా ఉన్నది. తీర్పును ఏ పక్షమూ ఉల్లంఘించకూడదని ముగ్గురు సభ్యుల ధర్మాసనం స్పష్టంగా చెప్పింది. బెంగళూరు ప్రపంచ స్థాయి నగరం అనీ, నీటి అవసరాలు అనేకవిధాలుగా పెరిగాయనీ న్యాయస్థానం అభిప్రాయపడ్డది. మంచినీటి అవసరాలు అన్నిటికన్నా ప్రాధాన్యం పొందుతాయని కూడా స్పష్టం చేసింది. బెంగళూరుకు పెరుగుతున్న అవసరాలను ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదు. ఈ నగరం అరువై శాతం భూగర్భ జలాలతో తన అవసరాలు తీర్చుకుంటుందని భావించింది. కానీ, నగర జనాభా భారీగా పెరుగడం వల్ల భూగర్భ జలాలు అడుగంటాయనీ పేర్కొంటూ, బెంగళూరు నగరానికి న్యాయస్థానం 4.75 టీఎంసీల నీటిని కేటాయించింది. బెంగళూరు నగరం కావేరీ బేసిన్‌కు బయట ఉన్నది కావడం గమనార్హం. ఈ వివాదాన్ని సుప్రీంకోర్టు విచారించడానికి కేంద్రం మొదట్లో అభ్యంతరం చెప్పింది. 1956 అంతర్రాష్ట్ర జల వివాద చట్టం, రాజ్యాంగంలోని 262(2)ను ఉమ్మడిగా పరిగణనలోకి తీసుకుంటే, ట్రిబ్యునల్ అవార్డు అంతిమమని, దీనిపై అప్పీళ్ళను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించకూడదని కేంద్రం వాదించింది. కానీ కోర్టు గతంలోనే ఈ వాదనను తిరస్కరించింది. 136 అధికరణం ప్రకారం న్యాయం పొందడం రాజ్యాంగ హక్కు అనీ, శాసనంద్వారా దీనిని హరించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు, కర్ణాటక ప్రజలు తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందడం నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పును అర్థం చేసుకోవలసి ఉంది. పదిహేనేండ్ల పాటు ఈ కేటాయింపుల్లో మార్పులుండవని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఈ తీర్పు ప్రభావం రెండు రాష్ట్రాలలో ఉండవచ్చునని భావించి ఇప్పట్లో మార్పు ఉండదని స్పష్టంగా చెప్పి ఉంటుంది. కేటాయించిన అవసరాలకు వాడకుండా, ఇతర అవసరాలకు మళ్లించకూడదని కూడా కోర్టు స్పష్టంగా చెప్పడం గమనార్హం. ట్రిబ్యునల్ నదీజలాలను న్యాయబద్ధ ఉపయోగం ప్రాతిపదికగా పంపిణీ చేయడం సబబే అని న్యాయస్థా నం సమర్థించింది. న్యాయబద్ధత, హేతుబద్ధత అంశాలను ప్రాతిపదికగా తీసుకోవడం సబబే అని పేర్కొన్నది. భూగర్భజలాలను పరిగణనలోకి తీసుకోవడం ఇదే మొదటిసారి. ఇప్పటివరకు ట్రిబ్యునళ్లు ఈ అంశాన్ని స్పృశించలేదు. తమిళనాడులో 20 టీఎంసీల భూగర్భ జలాలను ట్రిబ్యునల్ పరిగణనలోకి తీసుకోలేదని అంటూ, పది టీఎంసీలను వాడుకోవచ్చునని సుప్రీం కోర్టు పేర్కొంది. పది టీఎంసీలు భూగర్భజలాల ద్వారా తీసుకోవచ్చు కనుక, తమిళనాడుకు తగ్గించింది 4.75 టీఎంసీలేనని కోర్టు అభిప్రాయం. ట్రిబ్యునల్ అవార్డుపై ప్రధాన అభ్యంతరం కర్ణాటక నుంచి అయినప్పటికీ, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి కూడా తమకు అన్యాయం జరిగిందని వాదిస్తున్నాయి. తాజా తీర్పు కూడా ఏ పక్షానికి పూర్తి సంతృప్తిగా ఉండకపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. అయితే ఇక్కడ ప్రధానంగా నష్టపోయామని బాధపడుతున్నది కర్ణాటక. తమిళనాడు మద్రాసు రెసిడెన్సీలో భాగంగా ఉన్నప్పుడు, మైసూరు సంస్థానంతో కుదిరిన ఒప్పందం 1974 నాటికి కాలం చెల్లిపోయింది. నీటి లభ్యతకు అనుగుణంగా తమ పంటల వ్యవస్థ ఉన్నందువల్ల తమ వాటా తగ్గించ కూడదనేది తమిళనాడు వాదన.

## దళిత వాడల అభివృద్ధికి చంద్రన్న ముందడుగు



దళిత ముందడుగు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

నాతవరం : జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చంద్రన్న ముందడుగు దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమంను నాతవరం మండలం ఎంబి. పట్నం, బుచ్చంపేట గ్రామంలో నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లాడుతూ దళితుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం చంద్రన్న ముందడుగు కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, ఎంబి.పట్నం గ్రామ సర్పంచ్ మణి, వైస్ సర్పంచ్ నూకరాజు, నాతవరం మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బంగారు సూరిబాబు, మాజీ వైస్ ప్రెసిడెంట్ పల్లి బాపన్నాయుడు, యూత్ ప్రెసిడెంట్ నిర్దోగి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ఈరుడి గంగరాజు, కార్యకర్తలు శేషు, చంద్రరావు, సోములు బాబురావు పాల్గొన్నారు.

## పిల్లలకు తగిన రక్షణ..సంరక్షణ కల్పించండి

### సీనియర్ సివిల్ జడ్జ్,డి.ఎల్.ఎస్.ఏ కార్యదర్శి శ్రీహరి

విజయనగరం:చిన్నతనంలో సంరక్షణ, రక్షణలేక, చెడు ప్రభావాలకులోనై దొంగతనాలు, హత్యలు, నేరాలు చేసిన పిల్లలకు రక్షణ, సంక్షేమం అందించేందుకే చట్టం రూపొందించబడిందని సీనియర్ సివిల్ జడ్జ్,డి.ఎల్.ఎస్.ఏ కార్యదర్శి శ్రీహరి తెలిపారు. స్థానిక ధర్మపురిలోజి జువనైల్ హొమ్‌ను ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆదరణ సరిగ్గా లేకపోవటం వల్ల కూడా..వారి నిరాదరణ కు పిల్లలు ఇలా మారుతారని తెలిపారు. శారీరక, మానసిక, వికలాంగత్వం ఉన్న పిల్లలు కూడా హొమ్‌లో ఉంటారని అయితే ఏదైనా నేరం చేశారని ఆరోపించబడిన పిల్లలను చట్టంతో విరోధించిన వారిగా పరిగణిస్తామని వారిని జువనైల్ కోర్టుకు విచారణకై పంపిస్తామని తెలిపారు. నేరం చేసిన పిల్లలను జైలుకు పంపించకుండా ప్రత్యే నివాసాలకు పంపిస్తామని తెలిపారు. భారతరాజ్యాంగం 24వ అధికరణ క్రింద 14 ఏళ్ళలోపు పిల్లలు ప్రమాదకరమైన పనులు చేయరాదని అలాచేస్తే ఒక సంవత్సరం జైలు, జరిమానా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జువెనైల్ జస్టిస్ బోర్డ్ పి.ఓ. బి.ఏ.సత్య న్నారాయణ, లీగల్ కేర్ ఎల్.ఎల్.పి.ఓ. కె.జయలక్ష్మి, జె.జె.బి. కన్వీనర్ వి.సంధ్యాకుమారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## చాపకుమార్ ఇకలేరు


చాపకుమార్ పార్థివ దేహ చిత్రం

విశాఖపట్నం : నగరంలోని వినియోగదారులకు ఉన్నతమైన సేవలందించి చెరగని ముద్ర వేసుకున్న కన్స్యూమర్ కౌన్సిల్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ అధ్యక్షులుగా పనిచేసిన చాప కుమార్ గత నెలరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి 10.55గం.లకు సెవెన్‌హిల్స్ హాస్పిటల్‌లో కన్నుమూశారు. స్వతహాగా విశాఖపట్నం పోర్టుట్రస్టులో ఉద్యోగం చేస్తున్న వీరు వినియోగదారులకు నిస్వార్థమైన సేవలందిం చాలనే ఉద్దేశంతో స్వచ్ఛంధంగా పదవీ విరమణ చేసి వినియోగ దారుల సంస్థలో చేరి విశేషమైన సేవలందించి ఉద్యమనేతగా ప్రఖ్యాతిగాంచారు. వీరికి భార్య ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. రైల్వే న్యూకాలనీ సుబ్బలక్ష్మినగర్‌లో గల వారి స్వగృహం నుండి అంతిమయాత్ర ప్రారంభమై కాన్వెంటు జంక్షన్‌లో గల స్మశానవాటికలో ముగిసింది. అనంతరం వారి కుమారులు అంత్యక్రియలు నిర్వహించారు. వీరు విని యోగదారులకు చేసిన సేవలకు గాను అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివం గత నందమూరి తారక రామారావు మరియు అప్పటి భారత ప్రధాని దివం గత పి.వి.నర సింగరావు చేతులు మీదుగా అవార్డులు పొందారు. వీరి భౌతికకాయాన్ని స్థానికులు మరియు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ ఛైర్మన్ వంకాయల సన్యాసిరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, శ్రీకన్య థియేటర్ అధినేత కె.అప్పల రాజు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు సందర్శించి ఘననివాళులు అర్పించి వారు వినియోగ దారులకు చేసిన సేవలను కొనియాడారు.

## సమాజంలో ప్రతి వ్యక్తి న్యాయపరమైన విషయాల పట్ల అవగాహన ఉండాలి

### లా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ కేశవరావు



న్యాయపరమైన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కేశవరావు

సబ్బవరం: సమాజంలో ప్రతీ వ్యక్తి న్యాయపరమైన విషయాల పట్ల అవగాహన కలిగి వుండే సమాజ అభివృద్ధి ఎంతో దోహదపడుతుందని లా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కేశవరావు అన్నారు. మండలంలోని దామోదర సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం న్యాయ సేవా కేంద్రం వారు గొటువాడ పంచాయితీ కార్యాలయంలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా లా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కేశవరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి న్యాయపరమైన విషయాల పట్ల అవగాహన కల్గి వుండాలి అన్నారు. ఎవరికైన న్యాయపరమైన సమస్యలుంటే వారు సేవా కేంద్రానికి వచ్చి ఉచితంగా న్యాయ సలహాను, సహాయాన్ని అంద జేస్తామని, కొన్ని తగదాలను కోర్టు వరకు వెళ్ళకుండా సమస్యలను పరిష్క రించుకోవచ్చని తెలియజేశారు. మరియు న్యాయసేవా కేంద్రం కన్వీనర్ భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొని గ్రామస్తుల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భూతగాదాలు, కుటుంబ తగాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవా లని సూచించారు.

ఉచిత న్యాయ సహాయం పొందడానికి గల అర్హతలు, ఫారమ్స్ గురించి తెలియజేసే కరపత్రా లను, స్త్రీలకు సంబంధించిన చట్టాల పట్ల అవగాహనకై బుక్‌లెట్స్‌ని ఉచితంగా ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొటువాడ సర్పంచ్ వడిశల రమేష్, పిఎసిఎస్ అధ్యక్షుడు బొండా సత్యారావు, లా యూని వర్శిటీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### ఆంధ్రాలో అంథేరా చదువులు అవినీతి చదువులు

1వభాగం

చదువులు - చదువులు
ఆంధ్రాలో అంథేరా చదువులు
ఆంధ్రాలో అవినీతి చదువులు
ఆంధ్రాలో అవినీతి చదువులు
సగటు విద్యార్థికి వెగటు చదువులు
అంగడిలో అమ్మిన చదువులు
దోపిడిదారులు దోచిన చదువులు
దోపిడి వ్యవస్థలో దాగిన చదువులు
ఉన్న వారికే ఉన్నత చదువులు
లేనివారికి లేమి చదువులు
ఉపాధి యివ్వని కబోది చదువులు
వైద్య విద్య వీధుల పాలు
న్యాయ విద్య నేలపాలు
యింగిత జ్ఞానం లేని యింజనీరింగు చదువులు
సాంకేతిక విద్య సంతలపాలు
అసాంకేతికన్ని అందరికిచ్చె
ప్రాధమిక విద్యను పాతిపెట్టారు
మాధ్యమిక విద్య మట్టిలో కలిపె
కాలేజి విద్య కాటికిపోతే
డిగ్రీ విద్య దహనం చేసి
ఉన్నత విద్యకు ఉప్పుపాతర
సొమ్ములు యిస్తే నిధులు లిస్తా
పరీక్షలన్ని గందరగోళం

...కవితా రచన
శ్రీ స్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం : 9848644336

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: తదియ తె.4.01,పూర్వాషాడ ము.12.04; రా.వ.9.53 ల 11.31 — ఆదివారం 18-02-2018

**మేషం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి.ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

## అయ్యప్ప చింతనతో... సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణ భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహా రిం చడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరి సమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# రుణాలకు ఇంటర్వ్యూలు


ఇంటర్వ్యూలు జరుగుతున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నం మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రభుత్వం ద్వారా స్వయం ఉపాధి రుణం పొందుటకు గాను జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం వారి వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసిన అభ్యర్ధులు (ఇబిసి)కు మండల లోను కమిటీ వారు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. దీనికి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న అభ్యర్ధులు హాజరయ్యారు. వారిని ఇంటర్వ్యూలు చేశారు. ఈ సందర్భంగా బిసి కార్పొరేషన్ ఇన్‌స్పెక్టర్ డి.డేవిడ్ మాట్లాడుతూ ఇబిసిలోన్లు మొత్తం 47 ఉన్నారు. ఈ రుణాలకు సంబంధించి మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయని, వారికిఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ ప్రతీ కుటుంబంలో నెలకు రూ.10వేలు ఆదాయం పొందాలనే లక్ష్యంతో ఈ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయ మాధవి పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలను వెలికి తీయాలి



అచ్యుతాపురం: విద్యార్దుల్లో దాగి ఉన్న సామర్ద్యాలను వెలికి తీసేం దుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని దోసూరు స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మెన్ ఎమ్.మాలతి అన్నారు. శనివారం స్కూల్ కాంప్లెక్స్ నిధుల నుండి దోసూరు పాఠశాల సముదాయ ఉపా ధ్యాయులకు కాపీ రైటింగ్ పుస్తకాలు ఆమె అంద జేసారు. అనం తరం దోసూరు స్కూల్ కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులు తయారు చేసిన టి.ఎల్.ఎమ్‌ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ కార్యదర్శి కె.గంగా దర్, ప్రధానోపాధ్యాయులు జి.మధు, ఎ.సన్నిబాబు తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో జిల్లాల పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

**- రుషికొండ బీచ్ వద్ద రూ.2కోట్లతో అభివృద్ధి పనులు**
**- కోటి రూపాయలతో తొట్లకొండ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ నిర్వహణ**
**- విశాఖపట్నం బీచ్ 'జిల్లా ఫ్లాగ్' సర్టిఫికేషన్ రేసులో ముందంజ**



విశాఖపట్నం: విశాఖలోని సముద్ర తీర ప్రాంతాలు సురక్షత మైనవని, ఇక్కడ పర్యాటకపరంగా పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరు రుషికొండ బీచ్, తొట్లకొండ, ఎర్రమట్టి దిబ్బలు తదితర ప్రాంతాలలో పర్యాటకపరంగా జరుగుతున్న అభివృద్ధి పనులను ఉడా విసి, టూరిజం, ఇడి, పర్యాటకాధికారి తదితరులతో కలిసి పరిశీలించారు. బీచ్ ప్రాంతంలో పర్యాటకుల వినియోగా ర్థము బీచ్‌షాక్స్, లాండ్ స్కేపింగ్ పనులను, ఎంటర్‌టైన్‌మెంటు పరంగా అభివృద్ధిపర చాలన్నారు. శానిటేషన్ పనులను జివియంసి అధికారులు నిర్వహించాలన్నారు. రుషికొండ ప్రాంతంలో గుడి దగ్గర గల దేవాదాయశాఖ భూమిని పర్యాటకశాఖ లీజుకు తీసుకుని వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. టూరిజం ప్రాజెక్టు కింద కోటి రూపాయలతో నిర్వహణ పనులను చేపట్టా లన్నారు. తదుపరి ఎర్రమట్టి దిబ్బల సమీపంలో పర్యాటకంగా రూ.2కోట్లతో బీచ్‌షాక్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్, పార్కింగు తదితర పనులను చేపట్టాలన్నారు. సముద్రతీర ప్రాంతాలను పర్యాటకపరంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, విశాఖపట్నం అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. రుషికొండ వద్ద ఫుడ్‌కోర్టు, సిట్టింగ్ ఎరేంజ్‌మెంట్స్ అభివృద్ధి చేయడం జరుగు తుందని, అనంతగిరి, లంబసింగి, అరకులలో రిసోర్టులు ఆగస్టుకు ఏర్పాటు చేస్తామని అన్నారు.

**బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్:** విశాఖ సముద్రతీర ప్రాంతం స్వాభావికంగా ఆకర్షణీయమైనదని, దీనిని పరిశీలించిన బీచ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కన్సల్టెంట్ సంస్థవారు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ కోసం ఎంపిక చేశారన్నారు. మన బీచ్ వారి ప్రామాణికాలపరంగా 46 మార్పులతో మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ఈ పర్యటనలో వుడా విసి బసంతకుమార్, శ్రీనివాసన్, టిఐఓ పూర్ణిమదేవి, జివియంసి జోనల్ కమిషనర్ సత్యవేణి, పలువురు రెవెన్యూ, వుడా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో 'స్వచ్ఛభారత్' కార్యక్రమం



విశాఖపట్నం: పరిసరాలు పరిశుభ్రంగా వుంటే ఆరోగ్యకరమైన మంచి వాతావరణంలో ఉద్యోగులు క్రమశిక్షణ కలిగి సమర్ధవంతంగా ప్రజలకు సేవలు అందిస్తారని, అందుకోసమే గత నాలుగేళ్ళుగా జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 'స్వచ్ఛ భారత్' స్ఫూర్తితో పచ్చని మొక్కలలో సుందరీకరణ చేపట్టామని జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు లాలం భవానీ భాస్కర్ తెలిపారు. శనివారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్.జయ ప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అమలుచేస్తున్నామని, వచ్చే నెలాఖరులోగా జిల్లాను బహిరంగ మలవిసర్జనరహిత (ఓడిఎఫ్)గా సిద్ధం చేయటానికి అధికారులంతా కృషి చేస్తున్నారన్నారు. జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ ఉద్యోగులతో పాటు సుమారు 200మందితో ఈ కార్యక్రమాన్ని గత 368 రోజులుగా నిరంతరాయంగా 'స్వచ్ఛ హీ సేవా' పేరుతో అనేక ప్రాంతాలలో నిర్వహిస్తున్న బిజెవైఎమ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఆడారి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీడీపీ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు లాలం భాస్కర్‌రావు, బి.శ్రీనివాసరావు, పి.సునీత, పి.జగన్నాధనాయుడు, శ్రీనివాసమూర్తి, ఎస్.సత్తిబాబు, కూర్మారావు, గాలి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ముందుగా జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో 'స్వచ్ఛ భారత్' ప్రతిజ్ఞ చేయించి, ప్రాంగణంలో చెత్త చెదారములను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రసంశా పత్రాలు అందజేశారు.

# పారిశుద్యం మెరుగుపర్చండి

రోలుగుంట : పారిశుద్యం మెరుగుపరచండి ఆరోగ్యంగా ఉండండి అంటూ కంచుగుమ్మల సర్పంచ్ బండారు రాజేశ్వరి గ్రామస్థులకు సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం నిధులతో చెత్త సంపద తయారీశాఖ నిర్మాణం పూర్తయింది. ఇక్కడ కంపోస్టు ద్వారా ఎరువుల తయారీ కోసం కేంద్రం నిర్మించారు. గ్రామంలో తడి, పొడి చెత్తలతో ఎరువుల తయారీపై గ్రామంలో పలు దఫాలు సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి లాలం శివ అవగాహన సదస్సులు నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామస్థులకు తడి, పొడి చెత్త వేసేందుకు ప్లాస్టిక్ బుట్టలు పంపిణీ చేశారు.

# మైనార్టీ సెల్ నుంచి రూ.30లక్షల మంజూరు

యలమంచిలి రూరల్ : యలమంచిలి నియోజకవర్గంలోని ముస్లింల సంక్షేమానికి 30 లక్షల రూపాయలు అభివృద్ధి నిధులు మంజూరు కావడంపై ముస్లిం నేతలు పంచకర్లకు అభినందనలు తెలిపారు. విశాఖలోని పంచకర్ల రమేష్‌బాబును రేగుపాలెం గ్రామానికి చెందిన ముస్లిం నేతలు, యువకులు కలిసి అభినందనలు తెలిపారు. మైనార్టీ వెల్ఫేర్ ఫండ్‌ను ముస్లింల అభివృద్ధికి రేగుపాలెం గ్రామానికి సుమారు 10లక్షల రూపాయలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మైనారిటి సెల్ జిల్లా ప్రతినిధి మున్నీషా, పెద్దలు అజ్మల్‌జామలి, అబ్దుల్ ఖాదర్, షేక్ కాలేషా, అన్సర్ వల్లీబాషా తదితరులు ఉన్నారు.

## 23న మండల సమావేశం

కొయ్యూరు : ఈ నెల 23న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఇమ్మానుయేలు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎంపిపి జి.సత్యనారాయణ అధ్యక్షతన వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

# టమాట మస్తీ రెండో ఫ్లేవర్




విశాఖపట్నం: బింగో తేడేమేడే అందిస్తోంది మరో అద్భుతమైన వెరియేంట్ టమాట మస్తీ, ఐటిసి బింగోస్‌కి చెందిన ప్రసిద్ధ స్నాకింగ్ బ్రాండ్ బింగో తేడేమేడే బింగో పేరిట మరో కొత్త వేరియంట్‌ను ప్రవేశపెట్టినట్లు ఐటిసి సంస్థ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఫుడ్స్ హేమంత్ మాలిక్ తెలిపారు. మా బింగో పోర్ట్ ఫోలియోలో అత్యంత ప్రజాదరణ పొందిన సబ్‌బ్రాండ్ బింగో తేడేమేడేని వినియోగదారులకు ఎప్పటికప్పుడు కొత్త రుచులను అందించాలన్నదే మా లక్ష్యంగా తెలిపారు. భారతీయుల భోజనం పదార్థాలలోనూ అల్పాహార వంటకాలలోనూ టమాటను విరివిగా ఉపయోగించడం జరుగుతుందన్నారు. హేమంత్ మాలిక్ మాట్లాడుతూ మా బింగో పోర్ట్ ఫోలియోలో అత్యంత ప్రజాదరణ పొందిన సబ్ బ్రాండ్ మా బింగో తేడేమేడే, వినియోగదారులకు ఎప్పటికప్పుడు నూతన రుచులను అందించాలన్నదే తమ లక్ష్యం కృషిగా తెలిపారు.

# బస్సు కింద పడి వ్యక్తి మృతి


ఏరియా ఆసుపత్రికి తరలించిన సత్యనారాయణ మృతదేహం

నర్సీపట్నం : ఆర్టీసి బస్సు కింద పడటంతో కృష్ణాజిల్లాకు చెందిన వ్యక్తి మృతి చెందాడు. కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన వీరిశెట్టి వెంకట సత్యనారాయణ నర్సీపట్నం వచ్చాడు. ఆర్టీసి డిపోలో మద్యం సేవించి అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తున్నాడు. డ్రైవర్ బస్సులు వెనుకకు తిప్పే సమయంలో నిద్రిస్తున్న సత్యనారాయణ తలపై బస్సు వెనుక టైర్లు వెళ్లడంతో మృతుడు అక్కడికక్కడే మృతి చెందాడు. గుర్తు తెలియని స్థితిలో తల ఉండటంతో ఎవరూ గుర్తు పట్టలేకపోయారు. అతని వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా మృతుడి వివరాలను గుర్తించారు. నర్సీపట్నం టౌన్ సిఐ సింహాద్రినాయుడు మృత దేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తర లించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు పైన
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

# ఘనంగా షిరిడిసాయి వార్షికోత్సవం



రావులపాలెం : శ్రీసీతారామచంద్రస్వామి షిరిడిసాయిబాబా వారి ఆలయంలో శనివారం 11వ వార్షికోత్సవం నిర్వహించారు. రెండు రోజుల నుండి జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా భక్తులచే తెల్ల చామంతి పుష్పాలతో 108 సాయిబాబా విగ్రహాలకు 108 మంది భక్తులచే విశేష అర్చనలు జరిగాయి. అర్చనలనంతరం బాబావారి సన్నిదిలో సచరిత్ర పారాయణం దేవానంద బాబా వారిచే విశ్లేషించారు. ఈ వార్షికోత్సవం పోతంశెట్టి కనికి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ఈతకోట గ్రామంలో కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో 13వ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు గావించారు. ఆలయంలో జరిగే వార్షికోత్సవానికి ముఖ్య అతిధిలుగా బండారు శ్రీనివాసు, బండారు సంజీవ్ హాజరయ్యారు. వేకువజాము నుండి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వీరికి అర్చకులు ఆంజనేయ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారిచే ఏర్పాటు చేసిన మండపేట కోలాటం నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. అనంతరం వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి రామభద్రరాజు, గంధ్రోతు సతీష్‌బాబు, గంధ్రోతు వీరగోవిందరావు, మానే గోవిందు, ఆకుల శ్రీను, కొప్పినీడి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

# లే అవుట్లలో నిబంధనల అతిక్రమణపై తనిఖీకి బృందాల ఏర్పాటు

## జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ బి.లత్కర్ ఆదేశాలు



విజయనగరం: రియల్ ఎస్టేట్‌కు సంబంధించి లే అవుట్ల అనుమతుల మంజూరుకు నిర్దేశించిన ప్రభుత్వ నిబంధనలను పాటించని లే అవుట్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయా ప్రభుత్వ శాఖలు, సంస్థలు తమ పరిధిలో అనుమతులు మంజూరు చేయరాదని జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏఒక్క లే అవుట్ వుండరాదని స్పష్టం చేశారు. ఏదైనా ప్రభుత్వ శాఖకు చెందిన ప్రభుత్వ అధికారి, ఉద్యోగి తన పరిధిలో లేని అంశాలకు అనుమతులు మంజూరు చేసినట్లయితే అటువంటి అంశాలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో స్థిరాస్థి వ్యాపార సంస్థల ఆధ్వర్యంలో ఇటీవలి కాలంలో పెద్దఎత్తున వెలుస్తున్న లేఅవుట్లలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరు చేసినట్లు పలు ఫిర్యాదులు వచ్చాయన్నారు. జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. జిల్లాలో 276 అనుమతి పొందిన లేఅవుట్‌లు వుండగా, మరో 289 లేఅవుట్లకు ఎలాంటి అనుమతి లేదని ప్రాథమికంగా గుర్తించినట్లు జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ తెలిపారు. డెంకాడ, భోగాపురం, బొండపల్లి, విజయనగరం మండలాల పరిధిలోనే అధిక లేఅవుట్లు వున్నట్టు పేర్కొన్నారు. అనుమతులు లేని లేఅవుట్లకు సంబంధించి నాలా పన్ను చెల్లించిందీ లేనిదీ, తగిన నిబంధనల ప్రకారం లేఅవుట్ వున్నదీ లేనిదీ ఆయా ప్రభుత్వ శాఖలు పరిశీలించి నివేదించేందుకు వీలుగా రెవిన్యూ, పంచాయతీరాజ్, ఉడా తదితర శాఖల ఉద్యోగులతో మండల స్థాయిలో తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ ఆదేశించారు. ఈ బృందంలోని సభ్యులు తమ శాఖ పరిధిలో చట్టపరమైన నిబంధనలను ఆయా లేఅవుట్లలో పాటించిందీ లేనిదీ తనిఖీ చేసి నివేదిస్తారని, ఆయా లేఅవుట్లను క్రమబద్ధీకరించేందుకు ఏయే నిబంధనలను, ప్రక్రియను ఆయా స్థిరాస్థి సంస్థలు పాటించాల్సి వుంటుందో యీ కమిటీలు సూచిస్తాయని పేర్కొన్నారు. దీనితో పాటు ప్రతినెలా తహశీల్దార్లు తమ పరిధిలో వెలసిన లేఅవుట్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రతినెలా జిల్లా యంత్రాంగానికి అందజేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా రెవిన్యూ అధికారి రాజ్‌కుమార్‌ను ఆదేశించారు. పంచాయతీల పరిధిలో వేసే లేఅవుట్లలో పదిశాతం విస్తీర్ణాన్ని ఆయా సంస్థలు సంబంధిత పంచాయతీ పేరుతో రిజిష్టర్ చేయాల్సి వుంటుందని, ఈ విధంగా చేయడంలేదని ఫిర్యాదులు వున్నందున ఆయా స్థిరాస్థి సంస్థలు యీ నిబంధనలు పాటించిందీ లేనిదీ తనిఖీ చేయాలని జె.సి. ఆదేశించారు. పంచాయతీ పరిధిలో విద్యా సంస్థలు, ఇతర సంస్థల భవనాలు మూడు, నాలుగు అంతస్థుల వరకు నిర్మిస్తున్నారని, కేవలం పది మీటర్ల ఎత్తుగల భవనాల వరకే అనుమతులు ఇచ్చే అధికారం పంచాయతీ కార్యదర్శులకు ఉన్నప్పటికీ జిల్లాలో కొందరు పంచాయతీ కార్యదర్శులు తమ పరిధికి మించి వాటికి అనుమతులు ఇస్తున్నట్టు ఉడా ప్లానింగ్ అధికారిణి సుశీల జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆవిధంగా అనుమతులు ఇచ్చిన వారి వివరాలను జిల్లా యంత్రాంగానికి ఇస్తే వారిపై చర్యలు చేపడతామని జె.సి. చెప్పారు. కొన్ని సంస్థలు వేస్తున్న లేఅవుట్లు రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం కలిగించే విధంగా వుంటున్నాయని వీటిపై జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో పోలీసు, రవాణా శాఖలు ఆందోళన వ్యక్తంచేసినట్లు జిల్లాపంచాయతీ అధికారి సత్యనారాయణ తెలిపారు. దీనిపై ఆయా సంస్థలు ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్టాలో తెలియజేయాలని, అప్పటికీ వాటిని పాటించని సంస్థలపై చర్యలు చేపట్టాలని జెసి పేర్కొన్నారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్, ఆర్‌డిఓలు కె.వి.మురళి, బి.సుదర్శనదొర, జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసమూర్తి, తహశీల్దార్‌లు, ఇఓపిఆర్‌డిలు పాల్గొన్నారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

## PUBLIC NOTICE

My client, Sri ASHRAF KHAN S/o Late Akbar Khan, resident of D.No.43-5-7, Rly. New Colony, Visakhapatnam-16, is hereby requested ll the general public that, he had filed a suit against – (1) J Rama Krishna S/o. Father's name not known, D.No.43-3-22, Rly. New Colony, Visakhapatnam-16 (2) J.Mahalaxmi W/o.Ramakrishna, D No.43-3-22, Rly. New Colony, Visakhapatnam-16 (3) J.Revathi D/o. Ramakrishna, D No.43-3-22, Rly. New Colony, Visakhapatnam-16 (4) J.Madhavi D/o Ramakrishna, D.No.43-3-22, Rly. New Colony, Visakhapatnam-16 & (5) Kodukula Sodemma (Died) W/o Late Mallikarjuna Rao, D No.43-3-22, Rly. New Colony, Visakhapatnam-16 for recovery of an Amount of Rs.9,99.960/- on basing promissory note, bearing O.S.No.1361/2009 on the file of I Addl. Senior Civil Judge and also obtained Attachment of the 5th defendant i.e. Kodukula Sodemma's Property vide. I.A No.1055/2009. During pendency of the suit, the 5th Defendant i.e. Kodukula Sodemma has died on 12.08.2012 leaving behind no issues and my client had made several efforts to ascertain the whereabouts of the Blood relatives, Legal Heirs or Legal Representatives of the deceased Kodukula Sodemma but he did not get any information hence my client filed a petition before the honourable court to appoint a Court Officer or any Other Person to represent the estate of the deceased and the matter is posted to 19.02.2018.

Therefore my client is hereby requested to all the general public that, any one knows any information, relating to the Blood relatives, Legal Heirs or Legal Representatives of the deceased Kodukula Sodemma W/o Late Mallikarjuna Rao, D No.43-3-22, Rly. New Colony, Visakhapatnam-16, inform to my client/ under signed or request them to join in the above legal proceedings and the matter is posted to 19.02.2018.

ADAPA VENKATESWARA RAO,
ADVOCATE,
D.No. 44-45-35,
Narendra Nagar,
Visakhapatnam,
Cell No:9441206458

VISAKHAPATNAM-16
DT.15.02.2018

# 19న పట్టాభి శతజయంతి ఉత్సవం



యానాం : ప్రస్తుత తరానికీ ప్రముఖ కవులను పరిచయం చేయలన్న లక్ష్యంతో ప్రముఖ ప్రజ్ఞాశాలి అభ్యుదయ కవి తిక్కవరపు పట్టాభిరామయ్య శత జయంతి ఉత్సవాన్ని ఈ నెల 19న నిర్వహిస్తున్నట్లు కవిసంధ్య సంపాద కులు డాక్టర్ క(ి సంజీవరావు (శిఖామణి), ప్రముఖకవి, రచయిత దాట్ల దేవదానం రాజులు తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ప్రెస్ క్లబ్ కార్లాయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమా వేశంలో తెలిపారు. పట్టాభి ఆయన రచించిన కవిత్వాలు, రచనలు, భవిష్యత్ తరాలకు ఎంతో దోహదపడతాయని ఆయన సమాజ శ్రేయస్సు కోసం కవితలు రచించారన్నారు.

ఈ నెల 19న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. భాషా సంస్కృతికశాఖ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సౌధ్యంతో కవిసంధ్యా సంయుక్త నిర్వహణలో జరుగుతున్న ఈ ఉత్సవానికి పుదుచ్చేరి ఆరోగ్యశ్యాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ముఖ్యఅతిధిగా, గౌరవ అతిధిగా విశాఖపట్నం ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ అత్తులూరి నరసింహరావు, ఆత్మీయ అతిధిగా పరిపాలనాధికారి దవులూరి సుబ్ర మణ్యేశ్వరరావు హాజరవుతున్నారన్నారు. సభ ప్రారంభకులుగా డాక్టర్ ఎస్ఆర్కె. ఆర్ట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయరాజు డానియేల్, సదస్సు సంచాలకులు డాక్టర్ బి. భాస్కర్రెడ్డి, గణితశాస్త్ర అధ్యపకులు సిస్టా క్రిష్ణవేణి, ప్రముఖ కవి అద్రుష్టదీపిక్, ప్రముఖ సాహితీవేత డాక్టర్ జోషలా క్రిష్ణబాబు, ప్రముఖ కవి విమర్శకుఉ డాక్టర్ ఆర్. సీతారామ్, ప్రముఖ సాహితీవేత డాక్టర్ వి. వీరలక్ష్మీదేవి, ప్రముఖ కవి మధురా పంతుల సత్యనారాయణ మూర్తి, ప్రముఖ కవి, సినీ విశ్లేషకులు వంశీకృష్ణ, తెలుగుశాఖ అధ్య క్షుడు డాక్టర్ పరుగు భాస్కర్రెడ్డి, ప్రముఖ కవి బి. బాబా హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల నటుడు డిఎస్పి రావుచే సత్యహరిశ్చంద్ర నాటకంనుండి కాటి సీను ప్రదర్శన ఇస్తున్నట్లుగా తెలిపారు. ఈ ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# అదనపు తరగతి భవనం ప్రారంభం

### రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ సుబ్రహ్మణ్యం
### గనుల శాఖా మంత్రి సుజన కృష్ణ రంగారావు

అమలాపురం : స్థానిక హైస్కూల్ సెంటర్లోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో అదనపు తరగతి గదులు నిర్మాణా నికి రూ.20లక్షలతో నిర్మించిన నూన భవనాన్ని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర గనుల శాఖామంత్రి సుజ నకృష్ణ రంగారావులు ప్రారంభించారు. అమలా పురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ కార్య క్రమానికి సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఉపల్పగుప్తం మండలం గొల్లవిల్లిలో జరుగుతున్న జాతీయ వాలీబాల్ పోటీల ముగిం పు కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, రాష్ట్ర గిడ్డం గుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, వైస్ ఛైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, జెడ్పిటిసి అధికార జయవెంకటలక్ష్మి, అల్లాడి సోంబాబు, వలవల శివరావు, కౌన్సిలర్ మట్టపర్తి రజనీ కుమారి మురళీకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి లో స్వచ్ఛసర్వేక్షణ బృదం పర్యటన



భీమునిపట్నం : భీమిలి స్వచ్ఛభారత్, స్వచ్ఛసర్వేక్షణ 2018 కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ నుంచి వచ్చిన స్వచ్ఛసర్వేక్షణ బృదం తగరపువలస బంగ్లా మెట్ట వద్ద స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ పథకం క్రింద నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్డలను పరిశిలించారు. అనంతరం నమ్మివానిపేట కంపోస్ట్ యార్డ్ను సదరు బృదం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు, ఇంజినీరింగ్ విభాగం సానిటరీ విబాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రాకు అన్యాయం జరిగితే సహించం

### - సామాజికవేత్త రాధమ్మ

### పోస్ట్కార్డ్స్తో నిరసన తెలిపిన విశ్వాస్ ఒకేషనల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు




అమలాపురం : కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కు నిధులు కేటాయించకుండా విభజన హామీల్లో ప్రధానమైన హెూదాను, ప్యాకేజీని అమలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం జరిగిన విషయాన్ని వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోది పేరుతో రాసిన పోస్టుకార్డులను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపుతున్నట్లు ముమ్మిడివరం విశ్వాస్ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ నక్కా సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సామాజికవేత్త రాధమ్మ హాజరై విద్యార్థులనుద్దేశించి రాష్ట్రానికి భవిష్యత్లో జరిగే నష్టాన్ని వివరించారు. తదుపరి కేంద్రబడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్కు జరిగిన అన్యాయం అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు నగదు ప్రోత్సాహక బహుమతులను రాధమ్మ అందించారు. తొలుత స్థానిక పుర వీధుల్లో నల్లజెండాలు, పోస్టుకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా ఆంధ్రప్రజలంతా ఉవ్వెత్తున ఎగసిపడి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సిన సందర్భం వచ్చిందని అన్నారు. రాష్ట్రంలోని యువత రాష్ట్ర ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్యాకేజీని విశాఖ రైల్వేజోన్ తదితర అంశాలపై దృష్టి సారించి అవి సాధించేందుకు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ ఎ.బుజ్జిదొర, ప్రిన్సిపల్ నక్కా సత్యనారాయణ, జె.హేమంత్, పి.కృష్ణ, కొవ్వెల శ్యామ్గౌడ్, అంబటి సుజాత, కేశరపల్లి మహాలక్ష్మి, రాంజీ రెడ్డిబాబు, షేక్ మదీనా షకీల్ అహ్మద్, షేక్ ఖాశింభాయ్, బొక్కా భానోజీ, నానీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 16కేసుల మద్యం పట్టివేత

యానాం : కాకినాడ నుండి సావిత్రి నగర్కు తరలిస్తున్న 16 మద్యం కేసులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం తెల్లవారుజామున కాకినాడ నుండి ఎపి 31 సిజి 5403 ఆటోలో 65వేలు విలువచేసే 16 కేసుల మధ్యం 696 బ్రాంది సీసాలతో వస్తుండుగా యానాం సిఐ గిడ్ల సత్యనారాయణ, క్రైం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాకినాడ జగన్నాథ పురానికి చెందిన గాలి వెంకటకుమార్, ఇంద్రపాలెంకు చెందిన ఆటో డ్రైవర్ ప్రగాడ శ్రీనివాసులను ఆరెస్టుచేసి యానాం ఎక్సైజ్ శాఖకు అప్పగించారు. ఎక్సైజ్ శాఖ డిటి సైజు మద్యాన్ని నిందితులను ఎక్సైజ్శాఖ డిప్యూటీ కమీషనర్ దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు ఎదుట హాజరుపర్చగా వారికి జరిమానా వేసారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కోనా సర్వేశ్వరరావు, డి. ప్రసాద్, క్రైం టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పటవలలో రోడ్డు పనులకు భూమి పూజ

తాళ్లరేవు : మండలంలోని పటవల పంచాయతీ పరిధిలోని ఇడిసి కాలనీ నుండి బిసి పేటవరకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు రూ. 50 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ బి. మాలయ్య భూమి పూజలు చేశారు. గ్రామంలో 3.75 కీలోమీటర్లు రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు. డి. శ్రీనివాసురావు, డి. ఆది సత్యన్నారాయణ, టిడిపి జిల్లా కార్యనిర్వ హక కార్యదర్శి పి. కాశీ ఈశ్వరుడు, ఉపసర్పంచ్ కె. దొర బాబు, నీటిసంఘ అధ్యక్షుడు ఎ. గోవిందరాజు, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లో పన్ను వసూళ్ళు పెంచాలి -డిఎల్పిఒ

పెద్దాపురం : డివిజన్ పరిధిలో పన్నుల వసూళ్ళను వేగవంతం చెయ్యాలని డిఎల్పిఒ ఎ.నాగలత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఈఒపిఆర్లతో జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పన్నుల వసూళ్ళు వేగవంతం చెయ్యాలని వసూళ్ళు శాతం 25 వరకు మాత్రమే ఉన్నదని దీనిని అధికశాతానికి పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంల సాంకేతిక విషయాలపై జ్యోతి కార్యదర్శులకు అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో ఈఒపిఆర్డిలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భీమిలి నియోజకవర్గ వై.ఎస్.ఆర్.కాంగ్రేస్ పార్టీ ప్రెస్ మీట్

బీమిలి : తగరపువలసలా వై.ఎస్.ఆర్.పార్టీ ఆఫీసులో తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అవినీతి మీద ప్రెస్సుమీట్.. అక్కరమాని వెంకటరావు ఆద్వర్యంలో జరిగింది.. ఈ ప్రెస్మీట్లో జిల్లా అధికారప్రతినిది ఎస్.కరుణాకర్ రెడ్డి నాయకులు జీరు వెంకటరెడ్డి, జగ్గుపల్లి ప్రసాద్, ఉప్పడా నాగేశ్వరరావు, జి.వి.రమణ.గుడివాడ అప్పలరాజు, గంఢ్రేడ్డి ఈశ్వర్ రావు, చిల్ల రంగారెడ్డి, పందిరి విజయ్, వెంకట్రావు జీరు శ్రీనివాస్ రెడ్డి, కొత్తయ్యరెడ్డి, జీరు భారతిరెడ్డి, సరగడ శివారెడ్డి, గడిదేసి సూరిబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# 19న జాతీయ ప్రభుత్వ రంగ స్టీరింగ్ కమటీ సమావేశం

విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పోరాటాన్ని తీవ్రతరం చేయడానికి ఈ నెల 19న నగరంలో జాతీయ ప్రభుత్వరంగ స్టీరింగ్ కమటీ నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు సిఐటియూ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ నరసింగరావు తెలిపారు. సిఐటియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన సాయంత్రం 5 గంటలకు రైల్వేస్టేషన్ నుండి ర్యాలీ జరుగుతుందని, అనంతరం జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి దేశంలోని కీలక ప్రభుత్వ రంగ ట్రేడ్ యూనియన్ నాయకులు హాజరవుతారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐటియూ నగర కార్యదర్శి ఎం. జగ్గునాయుడు, విశాఖపోర్టు యూనియన్ గౌరవ అధ్యక్షులు వి.ఎస్. పద్మనాభరాజు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో రాష్టానికి జరిగిన అన్యాయానికి నిరసన

అమలాపురం : అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామంలో ఆంధ్ర రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి అనే అంశంపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సామాజిక వేత్త బిఎస్ రాధమ్మ పాల్గొని మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అన్యాయం చేసిందని ప్రత్యేక ఫ్యాకేజీ, రెవిన్యూ లోటు, విశాఖరైల్వే జోన్లపై స్పష్టమైన ప్రకటన ఇచ్చే వరకు ఢిల్లీలో ఉన్న ప్రతీ గల్లీలో యువతకు తెలిసేలా పోరాటం చేయాలన్నారు. ప్రధామంత్రి ఆంధ్రాకు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు పోరాటం ఆగదని రాధమ్మ ఉద్వేగభరితంగా అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ నల్ల జెండాలు చేతబూని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టేకుమూడి ప్రకాష్, ఆ. కె వరప్రసాద్, రెడ్డి శ్రీనివాస్, షేక్, లాల్, టి సరస్వతి, సిహెచ్ బేబి, ఆర్ రెడ్డిబాబు, ఎన్ రత్నకుమారి, కె భాగ్యలక్ష్మి, ఎ.సుజాతతోపాటు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాపులుప్పాడలో దళిత తేజం కార్యక్రమం

భీమునిపట్నం : భీమిలి మండలం కాపులుప్పాడ పంచాయతీ సోమ్మన్నపాలెం గ్రామంలో దళిత తేజం కార్యక్రమం లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ యరబాల కృష్ణ వేణి గంటా ప్రతినిధి చిక్కాల విజయబాబులు పూలమాలలు వేసి నివాళులు అరిప్పించారు. అనంతరం దళిత వాడలలో టి.డి.పి.నాయుకులు పర్యటించి సమస్యలను అడిగి తెలుకున్నారు. ఎంపీపీ యరబాల కృష్ణ వేణి మాట్లాడుతూ మంత్రి గంటా శ్రీనివాసరావు సమస్యలను వివరించి పరిష్కారం చేస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో భీమిలి మండల పార్టీ ప్రెసిడెంట్ డి ఏ ఎన్ రాజు గారు, యరబాల అనిల్ ప్రసాద్ గారు, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గాడు వెంకటప్పడు భీమిలి జోన్ టి.డి.పి.అద్యక్షులు గంటా నూకరాజు, తదితరులు పాలుగున్నారు

### అవంతీలో ప్రారంభమైన

# దక్షితా 2018 సదస్సు




భీమునిపట్నం : తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో దక్షితా 2018సదస్సు కు ముఖ్యఅతిదిగా రేర్ ఎడ్మిరాల్ హిందుస్థాన్ షిప్ యార్డ్ ఎల్.వి. శరత్ బాబు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అవంతీకళాశాల చైర్మన్ మరియు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు అవంతి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యాసంస్థలకు మరియు పరిశ్రమలకు అవసరా లకు మధ్య దూరాన్ని తగ్గిస్తూ విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాన్ని మరియు సంపూర్ణ అభివృద్ధికి ఈ సదస్సు ఎంత గానో ఉపయోగ పడుతుందని నేడు 25 శాతం విద్యార్థులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు లభిస్తునాయని అందుకు వస్తున్న పారిశ్రామిక విప్లవానికి అనుగుణంగా అన్ని రంగాల్లో మరియు ప్రాంతా లలో నందు పరిశ్రమలు నెల కొల్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిన్సిపాల్ టి.కృష్ణయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు 1500 మంది వివిధ కళాశాల విద్యార్థులు క్రీడా,సాంస్కృతిక క్విజ్, నమునా ప్రదర్సన, పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, వంటి పోటిలలో పాలుగొన్నారు. ముగింపు కార్యక్రమంకు కుప్పం విశ్వవిద్యాల యం ఉపకులపతి డాక్టర్ కె.ఎస్. చలం మరి యు నాటక కళా శిరోమణి డాక్టర్ ఎం.రామలింగ స్వామి హాజరు అవుతారని తెలిపా రు. ఇందులో కళాశాల జనరల్ సెక్రెటరీ ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఇ.శ్రావణ కుమార్లు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎ. చంద్రశేఖర్, ఎస్.వి.రాఘవరావులు పాలుగున్నారు.

# క్రీడా మైదానాల అభివృద్ధికి రూ. 6 కోట్లు

యానాం : తీర ప్రాంత గ్రామాలు, సావిత్రినగర్, గిరియంపేటలో అత్యాధుని సదుపాయాలతో రెండు క్రీడామైదానాల అభివృద్ధికి రు. 6 కోట్లు నిధులు మంజూరు చేయాలని కేంద్ర క్రీడలశాఖ కార్యదర్శి రహుల్ బట్నాగర్, సంయుక్త కార్యదర్శులు పంకజారాజ్, జె. అజిత్సింగ్లను కలిసి విజ్ఞప్తిచేసినట్లు పుదుచ్చరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి తెలిపారు. పుదుచ్చేరి వైద్య కళాశాలలో మల్టీపరపస్ స్టేడియం నిర్మాణానికి రూ. 10 కోట్లు, కాలాపేటలో రూ. 50 కోట్ల స్పోర్టు కాంప్లెక్స్కు నిధులు విడుదలచేయాలని కోరినట్టు తెలిపారు. పుదుచ్చేరి యానాంలో సాంస్కృతిక కేంద్రాల నిర్మాణానికి రూ. 9 కోట్లు విడుదలచేయడానికి అంగీకరించిన ఇంతవరకు విడుదలచేయకపోవడంపై కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి మహేశ్ శర్మతో చర్చించినట్లు తెలిపారు. పై ప్రతిపాదనల అనుమతులు, నిధుల కేటాయింపుకొరకు మరోసారి చర్చలు జరిపేందుకు రావాలని అధికారులు, మంత్రి సూచించారని మంత్రి మల్లాడి తెలిపారు. ఈ సమావేశాలలో పుదుచ్చేరి డెవలప్మెంట్ కమీషనర్ అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో

# మొక్కలు నాటిన కోర్టు జడ్జీ శ్రావణ్ కుమార్



ప్రత్తిపాడు : తూ.గో.జిల్లా ప్రత్తిపాడులో శనివారం స్దానిక ఆర్టీసి కాంప్లెక్స్ నందు స్వచ్ఛ భారత కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు జ్యూడిషియల్ కోర్టు జడ్జి శ్రీ జె.శ్రావణ్ కుమార్ ఆద్వర్యంలో ఏలేశ్వరం డిపో మేనేజర్ థామస్ బాబు, ఎక్సేంజ్ సిఐ అరుణ్ కుమార్, ప్రత్తిపాడు ఎస్సై అశోక్, ఏలేశ్వరం ఎస్సై అప్పలనాయుడు మరియు స్దానిక ప్రత్తిపాడు కోర్డు న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది మరియు కోర్టు వాలంటీర్లు ఇండుగబల్లి.నూకరాజు, అటవీశాఖ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కోర్టు జడ్జీ శ్రీ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలను ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకొంటామో మన పరిసర ప్రాంతాలను కూడా అంతే పరిశుభ్రముగా ఉంచా లని, బహిరంగ మల విసర్జనము చేయరాదని, శుభ్రత పాటించ వలెనని తెలియజేసారు.

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

### - కౌన్సిల్ కార్యదర్శి శ్యాంప్రసాద్




విశాఖపట్నం : మానవ మనుగడకు, సమాజ పురోగతికి హక్కులు ఎంతో కీలకమని మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి శ్యాంప్రసాద్ పేర్కొ న్నారు. మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం ద్వారకానగర్ గ్రంథాలయంలో హ్యూ మన్ రైట్స్ డిఫెండర్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమకాలీన సమాజంలో వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు కూడా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడు తున్న ఉదంగాలు వెలుగుచూస్తున్నాయన్నారు. కొన్నేళ్లుగా జాతీయ మానవ హక్కుల సంఘం ఇటువంటి ఎన్నో కేసులను నమోదుచేసిం దన్నారు. కులం, జాతి, ప్రాంతాల ఆధారంగా ఉల్లంఘన జరగుతుందన్నారు. ఇటువంటి తరుణంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన బాధ్యత ఉందన్నా రు. మానవహక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకం గా వాదించడం, సామాజిక, రాజకీయ వ్యవస్థలో హక్కులు గౌరవించడాన్ని, ఆచరించడం, ప్రోత్సహించడం వంటి అంశాలు ఇందులో ఉంటాయన్నారు. మానవహక్కుల రంగంలో పనిచేయడమంటే ఒక సవాల్ వంటిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ లీగల్ ప్రొఫెషనల్స్ ప్రతినిధి కుప్పిలి మురళీధర్, న్యాయవాది రహీమున్నీషా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మిట్‌ల పేరుతో ప్రజాధనం వృధా చేస్తారా!?



విశాఖపట్నం : పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లు, ప్రారంభోత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని నేటి పాలకపక్షం మంత్రులు వృధా చేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ కార్యదర్శి విజయసాయి రెడ్డి విమర్శించారు. శనివారం నగరంలోని కృష్ణా కాలేజి రోడ్డులో వైకాపా నగర అధ్యక్షుడు డాక్టర్ మళ్ళ విజయప్రసాద్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయాన్ని విజయ సాయిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. అనంతరం విజయసాయి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగాక నూతన రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నాదని సాకులు చెబుతున్న టీడీపీ ప్రభుత్వం పెద్దలు మాత్రం విలాసాలకు అధిక ప్రాధాన్యమిస్తూ కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

విశాఖ వేదికగా జరిగిన మొదటి పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో 5.41 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని అన్నారు. రెండవ పార్ట్‌నర్ షిప్‌లో 11 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని బోగస్ ఎంఓయూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఎంఓయూలు చేసుకున్న వారంతా వ్యాపారవేత్తలు కాదని, ఎవరో ఊరుపేరు లేని వారిని వ్యాపారవేత్తలుగా చిత్రీకరించి కోట్లాది రూపాయలు పెట్టుబడులు వస్తున్నాయన్న నేపంతో కోట్లాది రూపాయలు ప్రజా ధనాన్ని తమ స్వలాభాలు, విలాసాలు కోసం ఖర్చు చేస్తున్నారని విజయసాయి రెడ్డి అన్నారు.

2014 సంవత్సరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున 67మంది శాసనసభ్యులుగా గెలుపొందారని, తరువాత కాలానుగుణంగా అధికార పార్టీ ప్రలోభాలకు గురై 23 మంది ఎమ్మెల్యేలు వారి స్వలోభాలకోసం పార్టీ నుండి వెళ్లిపోయారని, పార్టీ ఫిరాయింపుల చట్టంలోని అంశాలను స్పీకర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా స్పీకర్ వాటిపై స్పందించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకు స్పీకర్ అడుగులకు మడుగులొత్తుతున్నారని, స్పీకర్ వ్యవహార శైలి ద్వారా ప్రజా స్వామ్యం అప్రతిష్టపాలవుతోందని ఆయన అన్నారు. తమ పార్టీలో ఇప్పుడున్న 44మంది శాసన సభ్యులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా నైతిక విలువలు కలిగి ఉన్నారని ఆయన అన్నారు. కొన్ని జిల్లాల్లో అధికార పార్టీ మంత్రులు తమ శాసనసభ్యులకు తైలాల ఎర చూపిస్తున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధం కాదా అని విజయసాయి రెడ్డి ప్రశ్నించారు. స్పీకర్‌తోపాటు అధికార పార్టీ మంత్రులే కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన ఉన్నతాధికారులు కూడా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలవలె వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.

కేంద్రం నుంచి నిధులు రాబట్టలేని దీనమైన స్థితిలో చంద్రబాబు నాయుడు & కో., బృందం ఉందని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించాల్సిన ప్రత్యేక హెూదా, రైల్వే జోన్ విషయంలో చంద్రబాబు కేంద్రంతో రాజీ పడి సాధించలేకపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తమ వైకాపా ఎంపీలంతా ప్రత్యేక హెూదా కోసం రాజీనామా చేస్తామంటే రాష్ట్ర ప్రయోజనాల కోసం మాకు సహకరించాల్సింది పోయి మాపై తప్పుడు ప్రచారాలు చేయడం తగదన్నారు.

**సీఎం స్వయంకృతాపరాధన వల్లే**
**కేంద్రం సహాయం చేయడం లేదు**
**మాజీ మంత్రి తమ్మినేని సీతారాం**

**రాష్ట్రాన్ని పాలిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు చేతకానితనం, స్వయంకృతాపరాధనవల్లే కేంద్రం ఏపీకీ చేస్తామన్న సహాయం పూర్తి స్థాయిలో అందడం లేదని మాజీ మంత్రి, వైకాపా సీనియర్ నాయకుడు తమ్మినేని సీతారాం తీవ్రంగా ఆరోపించారు. ఏపీ సహాయం కోసం సీఎం చంద్రబాబు ఢిల్లీ పెద్దల వద్దకు 29 దఫాలుగా వెళ్ళారని చెబుతున్న**



**టీడీపీ పెద్దలు అసలు సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారో? ఎవరికీ అర్థం కావడం లేదని ఆయన అన్నారు. దేశంలో ఇప్పటి వరకు నూతనంగా ఏర్పడిన 11 రాష్ట్రాలకు ప్రత్యేక హెూదా ప్రకటించారని, మరి అదే కోవలో ప్రత్యేక హెూదా ప్రకటిస్తామని ఏపీక ఎందుకు అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రలో ఉన్న ఏకైక బిజెపి ఎంపీ కంభంపాటి హరిబాబు**



**కేంద్రం వద్ద సన్నాయి నొక్కులు నొక్కుతూ తెలుగు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెడుతున్నారని అన్నారు.**

**ఈ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర రెడ్డి, బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్ర స్వామి, మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు తైనాల విజయకుమార్, అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, మరియు నగర ముఖ్య నాయకులు, అన్ని నియోజకవర్గాల సమయన్వయకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.**

### మళ్ళ మార్క్‌తో
## వైకాపా కార్యాలయానికి కళకళ
### అధునాతన హంగులతో నగర కార్యాలయం

విశాఖ సిటీ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తరువాత విశాఖ నగరంలో ఆ పార్టీ నగర కార్యాలయానికి శాశ్వత భవనం లేకుండా పరాయిపంచన కొనసాగేది. అయితే ఇటీవల కాలంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ మళ్ళ విజయప్రసాద్ నగర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత నగర కేడర్‌తో పాటు అన్ని రంగాల్లో కొంత మార్పును, నూతన శైలిని తీసుకువచ్చారు. మళ్ళా తమదైన మాటల చమత్కారం, వ్యవహార శైలితో అన్ని అనుబంధ సంఘాలను ఒకే తాటిపై నడిపిస్తూ నగరంలో వైకాపా జెండా పటిష్టతకు కృషిచేస్తున్నారు. ఇదే తరుణంలో కార్యాలయం బాగుంటేనే కార్యకర్తలకు సౌకర్యవంతంగా ఉంటుందని భావించిన అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ తమ సొంత స్థలంలో, అధునాతన హంగులతో నగర కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మద్దిలపాలెం హైవేకు ఆనుకుని కృష్ణా కాలేజి రోడ్డులో ఈ విశాలమైన కార్యాలయాన్ని నిర్మించారు.

విశాలవంతమైన సమావేశ మందిరం, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులకు వేర్వేరు క్యాబిన్‌లతో అలరారింది. ఈ అధునాతన హంగులతో నిర్మించిన కార్యాలయాన్ని రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డితో పాటు, రాష్ట్ర స్థాయి వైకాపా నేతలు హాజరై ప్రారంభించి అధ్యక్షుడు విజయ ప్రసాద్‌ను అభినందించారు.

## పీఎన్‌బీ, ఆర్థిక శాఖ అధికారులకు సీవీసీ సమన్లు
## పీఎన్‌బీ కుంభకోణంపై ప్రెజెంటేషన్

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) కుంభకోణంపై ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ, ఆదాయం పన్ను శాఖ దృష్టి సారించగా తాజాగా చీఫ్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) కూడా రంగంలోకి దిగింది. ఈనెల 19న తమ ముందు హాజరుకావాల్సిందిగా పీఎన్‌బీ యాజమాన్యం, ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులకు సీవీసీ సమన్లు పంపింది.

పంజాబ్ నేషనల్ బ్యాంకు తరఫున ఎండీ, సీఈఓ వచ్చే సోమవారం ఉదయం 11 గంటలకు సీవీసీ ముందుకు హాజరవుతారని, పీఎన్‌బీ చీఫ్ విజిలెన్స్ అధికారి కూడా వీరి వెంట ఉంటారని తెలుస్తోంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ తరఫున ఆ శాఖ అదనపు కార్యదర్శి హాజరయ్యే అవకాశం ఉంది. పీఎన్‌బీ కుంభకోణం ఏవిధంగా చేటుచేసుకుందనే దానిపై ఒక ప్రెజెంటేషన్‌ను కూడా సీవీసీ ముందు పీఎన్‌బీ సీఈవో ఇచ్చే అవకాశం ఉంది.

## నిరుద్యోగులకు భారీ శుభవార్త

న్యూఢిల్లీ : కేంద్ర సూక్ష్మ, చిన్న తరహా, మధ్య తరహా సంస్థల శాఖ సహాయ మంత్రి గిరిరాజ్ సింగ్ శనివారం శుభవార్త చెప్పారు. వచ్చే ఏడాదినాటికి 5 కోట్ల ఉద్యోగావకాశాలను సృష్టిస్తామని తెలిపారు. ఈ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ ఎస్సీ, ఎస్టీ హబ్ స్టేట్ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలంటే అర్థం కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు కాదన్నారు. ముద్రా రుణాల పథకం ద్వారా ఉద్యోగావకాశాలు వస్తున్నాయని తెలిపారు.

ఈ పథకం వల్ల యువత స్వయం ఉపాధి పొందగలుగుతున్నారని తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా ఉద్యోగాలను సృష్టించాలన్నది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కల అని పేర్కొన్నారు.

## చైనాతో భారత్ సంబంధాలకు ఢోకా లేదు..



బరేలీ: ఇండియా, చైనా మధ్య సత్సబంధాలు ఉన్నాయని, సరిహద్దు అంశాలపై ఇరుదేశాల మధ్య ఏవైనా అభిప్రాయభేదాలు తలెత్తితే దానిపై ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతామని కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు 'చైనాతో మనకు మంచి సంబంధాలున్నాయనే నేను విశ్వసిస్తున్నారు. సరిహద్దుల విషయంలో ఇరుదేశాల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తితో ఇంతకు ముందు జరిపినట్టే చర్చలు కొనసాగిస్తాం' అని ఆయన అన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడులపై మాట్లాడుతూ, భారత సైన్యం పోరాటపటిమను, సేవలను కొనియాడారు. జవాన్లపై ప్రతి ఒక్కరూ నమ్మకం ఉంచాలని ఉన్నారు.

2017లో ఉగ్రవాదుల ఏరివేతలో జవాన్లు ఘనవిజయాలు సాధించాయని, వారిపై మనం విశ్వాసం ఉంచాలని అన్నారు. జమ్మూకశ్మీర్‌పై ఇటీవల వరుస ఉగ్రదాడుల నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేశారు : మోదీపై రాహుల్ ఫైర్



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. పరీక్షలకు ఎలా హాజరవ్వాలో గంటలపాటు నరేంద్ర మోదీ విద్యార్థులకు బోధిస్తున్నారని, అయితే నీరవ్ మోదీ చేసిన మోసాలకు బాధ్యత ఎవరిదో చెప్పడం లేదని ఆరోపించారు. దేశం నుంచి డబ్బును నీరవ్ మోదీ తీసుకెళ్ళిపోయారన్నారు. నరేంద్ర మోదీ రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసి, ప్రజల సొమ్మును బ్యాంకుల్లో వేయించారన్నారు. బ్యాంకుల్లో సొమ్ము భద్రంగా ఉంటుందని నరేంద్రమోదీ చెప్పారన్నారు. కానీ రూ.22,000 కోట్ల కుంభకోణం జరిగితే కనీసం ఒక్క మాట అయినా మాట్లాడటం లేదన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థనను నరేంద్ర మోదీ సర్వ నాశనం చేశారని విమర్శించారు. ప్రజల సొమ్మును బ్యాంకుల్లో వేయించి, ఆయన స్నేహితులు, వ్యాపారవేత్తలు బ్యాంకుల నుంచి దోచుకుపోతూ ఉంటే చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు.

## విద్యార్థులు క్రమశిక్షణ, అంకిత భావంతో మెలగాలి

### నగర ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్












స్థానిక ఎంవిపి కాలనీలో గల సమత కళాశాల డిగ్రీ విద్యార్థులు ఫేర్‌వెల్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర ట్రాఫిక ఏసీపీ కింజరాపు ప్రభాకర్ ఈ వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఉన్నత విలువలు కలిగి ఉండాలని ఆయన సూచించారు. రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించి ఎదుటి వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్శిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయరవీంద్ర, సమతా కళాశాల డైరెక్టర్ మురళీకృష్ణ మరియు అన్ని విభాగాల అధిపతులు ఎన్‌కెవి కిరణ్మయి, కె. దేవిక, ఎవి కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

### పెళ్లింట్లో విషాదం.. గ్యాస్ సిలెండర్ పేలి
## 9మంది సజీవ దహనం

దిల్లీ: రాజస్థాన్‌లోని బీవర్‌లో ఓ పెళ్లింట్లో శనివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వంట గ్యాస్ సిలిండర్ పేలి తొమ్మిది మంది సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్ని ఆస్పత్రికి తరలించగా.. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వంట చేస్తున్న సమయంలో సిలిండర్ దగ్గర నిర్లక్ష్యంగా పనిచేయడంతో పేలుడు సంభవించినట్టు తెలుస్తోంది. దాని పక్కనే మరో గ్యాస్‌తో నిండుగా ఉన్న సిలిండర్ ఉండటం వల్ల ప్రమాద తీవ్రత పెరిగింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

పేలుడు ధాటికి ప్రమాదం జరిగిన చోట రెండంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఓ మహిళ ఉన్నట్లు అగ్నిమాపకశాఖ అధికారులు తెలిపారు. ఇంటి ఎదుట ఉంచిన రెండు కార్లు కూడా పేలుడు ధాటికి ధ్వంసమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసే పనిలో సహాయక సిబ్బంది నిమగ్నమయ్యారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# కోహ్లీని పొగడతరమా!



సెంచూరియన్: పరుగుల యంత్రం, భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీని వర్ణించేందుకు కొత్త ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ కొనుక్కోవాలని సలహా ఇచ్చాడు ప్రధాన కోచ్ రవిశాస్త్రి. భారత జట్టు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టకముందు రవిశాస్త్రి కామెంటేటర్‌గా వ్యవహరించి తన వ్యాఖ్యానంతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా మీడియా సమావేశంలో శాస్త్రి మరోసారి తన మార్కు చూపించాడు. ప్రస్తుతం కోహ్లీ సేనతో కలిసి రవిశాస్త్రి సఫారీ గడ్డపై పర్యటిస్తున్నాడు. ఆతిథ్య దక్షిణాఫ్రికాతో ముగిసిన వన్డే సిరీస్‌ను భారత్ 5-1తేడాతో సొంతం చేసుకుంది. కోహ్లీ నాయకత్వంలోని టీమిండియా సఫారీ గడ్డపై తొలి సిరీస్ విజయాన్ని అందుకుంది. తాజాగా రవిశాస్త్రి మాట్లాడుతూ.. కోహ్లీని పొగుడుతూ రాయడానికి బహుశా మీకు పదాలు కరువై ఉంటాయి. మీకు ఒక సలహా ఇస్తా. ఒకవేళ మీ స్థానంలో నేను ఉంటే నేరుగా బుక్‌స్టోర్‌కు వెళ్లి కొత్త ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు కొనుక్కుంటాను. నా పద సంపదను పెంచుకుంటాను అని తెలిపాడు.

సగటును బట్టి కాదు ఎప్పుడైనా బ్యాట్స్‌మెన్ ఎలాంటి సమయంలో పరుగులు రాబడుతున్నాడో మనం చూడాలి. అవి జట్టు విజయానికి ఎంత కీలకంగా మారాయో గుర్తించాలి. ప్రపంచంలోని మేటి బ్యాట్స్‌మెన్లలో కోహ్లీనే బెస్ట్ అని శాస్త్రి అన్నాడు. ఆరు వన్డేల సిరీస్‌లో కోహ్లీ 558 పరుగులు పరుగులు సాధించిన సంగతి తెలిసిందే. గతంలో నేను భారత జట్టు డైరెక్టర్‌గా ఉన్న సమయంలో నేను కోహ్లీ.. మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థి జట్ల భాగస్వామ్యాన్ని ఎలా విడదీయలన్న దాని గురించి చర్చించాం. ఇప్పుడు మాకు కుల్‌దీప్ యాదవ్-చాహల్ దొరికారు. ఈ ఇద్దరూ మంచి ప్రదర్శన ఇస్తున్నారు. బ్యాటింగ్, ఫీల్డింగ్, స్పిన్ బౌలింగ్‌లో గొప్పగా రాణిస్తున్నారు. భవిష్యత్తులో మేం మరిన్ని విదేశీ పర్యటనలు చేయాల్సి ఉంది. అలాంటి సమయంలో దక్షిణాఫ్రికా పర్యటన ప్రస్తుత భారత జట్టుకు ఎంతో నేర్పింది. యువ ఆటగాళ్లకు ఇదో మంచి అవకాశం అని రవిశాస్త్రి వివరించాడు.

# వచ్చే ఉగాది నుండి బి.సి.లకు రూ.1000 కోట్లు ఉపకరణాలు అందిస్తాం

## - మంత్రి అయ్యనపాత్రుడు



రాజమహేంద్రవరం : రాష్ట్రంలో వెనుకబడిన కులాలకు చెందిన వారికి వచ్చే ఉగాది పండుగ నుండి ఆదరణ పథకం ద్వారా ఉపకరణాలు అందించడం జరగుతుందని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి చింతాకాయల అయ్యనపాత్రుడు అన్నారు. శనివారం ఆయన తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామంలో రూ. 30 లక్షలతో నిర్మించిన బి.సి కమ్యూనిటి భవనాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అదరణ పథకం ద్వారా రూ.1000 కోట్లు కేటాయించి ఉగాది పండుగ నుండి వెనుకబడిన కులాల వారికి చేతి వృత్తులు చేసుకునే వారికి ఉపకరణాలు పంపిణి చేయడం జరుగుతుందని అయన తెలిపారు. వెనుకబడిన కులాల వారికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆర్థికంగా సహాయాన్ని అందించడం జరగుతుందని అయన తెలిపారు. పిల్లలందరిని పూర్తిస్థాయిలో చదివించాలని చదువుకు ప్రభుత్వం అన్నివిదాల సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న బడ్జెట్‌లో రోడ్లు,భవనాల శాఖకు సంబందించి రూ.7500 కోట్లు ప్రతిపాదనలు పెట్టడం జరుగుతుందని అయన తెలిపారు. బడ్జెట్ సమావేశాలల్లో రోడ్లు, భవనాల శాఖకు సంబందించిన బడ్జెట్‌ను ఆర్థికమంత్రి వర్యులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో జాతీయ రహదారులను వీస్తిర్ణం 6400 కిలో మీటర్లు ఉండగా వీటిని మరో 2000 కిలోమిటర్లు అభివృద్ధి పరచే విధంగా ప్రతిపాదనలు రూపాదించాగలిగమని,రెండేళ్లలో పూర్తిస్థాయి రోడ్లు అభివృద్ధి చేస్తామని ఈ ఏడాది1000 కిలోమీటర్లు,వచ్చే ఏడాదిలో మరో 1000 కిలోమీటర్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఏడిబి రోడ్డు అభివృద్ధికి రూ.280 కోట్లతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. జాతీయ రహదారి కాకినాడ నుండి కత్తిపూడి వరకు పూర్తిస్థాయిలో అభివృద్ధిచేస్తామని అన్నారు.




ఈ బడ్జెట్‌లో అదనంగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు మరియు ప్రకాశం జిల్లాలో 8 మండలాలకు మరికొంత బడ్జెట్ కేటాయించవలిసిన అవసరం ఉందని తెలిపారు. కొంకుదురు గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, గ్రామ సర్పంచ్ సి.హెచ్.చిన్నారావు, ఎం.పి.పి బి.వీణమ్మ, జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ పెండ్యాల నళినికాంత్, ఆర్ అండ్ బి యస్.ఇ ఎన్.వి.మూర్తి, ఎం.డి.ఒ పి.విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజధానికిచ్చిన నిధులేమైనట్లు?

**ఏపీకి ఇంకా కేంద్రం ఏం బాకీ ఉందో చెప్పాలి?**

**ఎన్నికల హామీల్లో టీడీపీ ఎన్ని అమలుచేసిందో పవన్‌ను అడుగుతా**

**బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు**



శ్రీకాకుళం: అమరావతి నిర్మాణానికి రూ. 1600 కోట్లను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, వీటిని ఏం చేశారో ప్రభుత్వ పెద్దలు తెలపాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన శ్రీకాకుళంలో విలేకరు లతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఏం బాకీ ఉందో చెప్పాలన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన కేంద్రం రాయితీలతో వెనుకబడిన జిల్లాల్లో ఎన్ని కంపెనీలు స్థాపించారని వీర్రాజు ప్రశ్నించారు. అలాగే గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేసిందో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను అడుగుతా అని వీర్రాజు పేర్కొన్నారు. రాజీనామాలు టీడీపీ, వైసీపీల రాజకీయ డ్రామా అని ఆయన అన్నారు.

## జపాన్‌లో సీఆర్‌డీఏ బృందం పర్యటన

టోక్యో: అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణం అవుతున్న అమరావతిలో అత్యాధునిక రవాణా వ్యవస్థ ఏర్పాటుకు సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. సంబంధిత వ్యవస్థపై అధ్యయనానికి ఉన్నతాధికారుల బృందం జపాన్‌లో పర్యటిస్తోంది. ఉత్తమమైన ట్రాఫిక్ విధానాలను లోతుగా అధ్యయనం చేస్తోంది. అమరావతిలో ప్రపంచస్థాయి ట్రాఫిక్ వ్యవస్థ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీధర్ సహ విజయవాడ పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్‌తో కూడిన అధికారుల బృందం జపాన్‌లోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తోంది.

# త్వరలో ఒకే విడతలో 24 వాక్సిన్‌ల ఇన్‌జక్షన్

విశాఖపట్నం : వివిధ రోగాల నివారణకు రోగికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా సురక్షిత విధానంలో వేక్సినేషన్ చేయడంపై పరిశోధనలు జరుగుతున్నాయని త్వరలో ఒకే విడతలో 24 వాక్సిన్‌లను కలిపి ఒకే ఇన్‌జక్షన్‌గా ఇవ్వడం దిశగా పరిశోధనా ఫలితాలు వెలువడే అవకాశం ఉందని బయోలాజికల్ ఇ-లిమిటెడ్ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వివేక్ బాబు కందిమళ్ళ వెల్లడించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో శనివారం తేది: 17-02-2018 న జరిగిన కార్యక్రమంలో ఆయన 'ప్యూరిఫికేషన్ ఆఫ్ బ్యాక్టీరియల్ వేక్సిన్స్' అనే అంశంపై ప్రసంగించారు. వేక్సిన్‌ల తయారీ విధానం, పరిశోధనలు జరుగుతున్న తీరు, పారిశ్రామికంగా తీసుకునే జాగ్రత్తలను ఆయన వివరించారు. ప్రస్తుతం కొన్ని రుగ్మతల నివారణకు 14 వేక్సిన్‌లను ఒక డోస్‌గా ఇచ్చే అవకాశం ఉందని, భవిష్యత్తులో జరిగే పరిశోధనా ఫలితాల ద్వారా 24 వేక్సిన్‌లను ఒక డోసుగా ఇచ్చేందుకు వీలు పడుతుందన్నారు. బయోటెక్నాలజీ వంటి కోర్సులు అభ్యసించే వారికి గల అవకాశాలను తెలియజేశారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ షేక్ కాశీం భీభీ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం..




న్యూఢిల్లీ: రిజర్వేషన్ల చార్టులపై రైల్వే మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే కోచ్‌పై రిజర్వేషన్ల చార్టులను అతికించడాన్ని నిలిపివేస్తున్నట్లు రైల్వే మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. రిజర్వేషన్ చార్టుల స్థానంలో రైల్వే ప్లాట్‌ఫారాలపై డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేస్తామని రైల్వేశాఖ వెల్లడించింది. ఈ విధానాన్ని మార్చి 1 నుంచి అమలు చేయబోతున్నట్లు రైల్వేమంత్రిత్వ శాఖ తెలిపింది. ఏ1, ఏ, బీ స్టేషన్ల లో మార్చి 1 నుంచి 6 నెలలపాటు పైలట్ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లు రైల్వేశాఖ పేర్కొంది. ప్రయాణికుల నుంచి వచ్చే ఆదాయం ఆధారంగా ఏ1 ,ఏ, బీ,సీ,డీ, ఈ, ఎఫ్ విభాగాలుగా చేయనున్నట్లు రైల్వేమంత్రిత్వశాఖ ప్రకటించింది. మొత్తం 17 జోన్లుగా విభజించినట్లు తెలిపారు. న్యూఢిల్లీ, హజరత్ నిజాముద్దీన్, ముంబై సెంట్రల్, చెన్నై సెంట్రల్, హౌరా, సీల్దా స్టేషన్లలో ఇప్పటికే రిజర్వేషన్ చార్టుల విధానాన్ని రద్దు చేసి డిజిటల్ బోర్డుల ఏర్పాటు చేసింది. గ్రీన్ ఇనీషియేటివ్‌లో భాగంగా పేపర్ రహిత సేవలు అందించాలని రైల్వే శాఖ యోచిస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే ఒక్క డివిజన్‌కు రూ. 60 లక్షలు ఆదా అవుతుందని రైల్వే తెలిపింది.




## నేడు విశాఖ ఉక్కు కర్మాగార

# 36వ వ్యవస్థాపక దినోత్సవం



గాజువాక: ఉక్కు రంగంలో అగ్రగామిగా నిలుస్తూ, దేశానికే తలమానికమైన నవరత్నాల సంస్థ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్.ఐ.ఎన్.ఎల్. విశాఖ ఉక్కు కర్మాగారం) 36వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరుపుకోనున్నది. ఉక్కునగరం తృష్ణామైదానంలో ఈ వేడుకలను ఉక్కుకర్మాగారం జరుపుకోనున్నది. ఆంధ్రుల గొంతునుంచి వెలువడిన ''విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు'' అనే నినాదంతో ఆవిర్భవించిన విశాఖ ఉక్కు కర్మాగారం నాణ్యతలో ఎటువంటి రాజీలేకుండా ఉత్పత్తి, ఉత్పాదకతల్లో దూసుకుపోతూ దేశీయ ఉక్కు రంగంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనే మంచి పేరుతో అగ్రగామిగా నిలుస్తుంది. 23 గ్రామాలలో ఉక్కు నిర్వాసితుల నుంచి సుమారు 26వేల ఎకరాల భూమిని సేకరించి ఉక్కు కర్మాగారాన్ని స్థాపించారు. విశాఖ కేంద్రంగా ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని ఎంతో మంది ఉద్యమం చేపట్టి చివరకు 32మంది ప్రాణాలను కోల్పోయిన అనంతరం ఏర్పాటు అయిన ఉక్కుకర్మాగారం ఏర్పాటు అయ్యింది. అప్పటి విశాఖ పార్లమెంటు సభ్యులు తెన్నేటి విశ్వనాథం నాయకత్వంలో ఏర్పడిని ఉద్యమంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కోసం విధ్యార్థి దశలో ఉన్న టి. అమృతరావు నిరాహారదీక్ష చేపట్టారు. 1966సంలో ఏర్పడిన ఉద్యమానికి వేలాది మంది మద్దతు పలకడం, ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో చివరకు పోలీసుల కాల్పులకు దారితీసింది. ఉద్యమానికి తలవంచిన అప్పటి కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ఏర్పాటుకు ప్రకటన చేసింది. అనంతరం అప్పటి భారత ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ఉక్కు కర్మాగార నిర్మాణంకోసం 1971 జనవరి 21న శంకుస్థాపన చేసారు. శరవేగంతో విశాఖ ఉక్కుకర్మాగారం నిర్మాణం జరిగిన అనంతరం 1992సం. అప్పటి భారత ప్రధాని పి.వి.నరసింహారావు చేతులమీదుగా జాతికి అంకితం చేసారు. మొదట్లో లాభాలబాటతో ఉరకలు వేసిన ఉక్కుకర్మాగారం మధ్యలో 1998-2000సంలో ఖాయిలా పరిశ్రమగా మారిన సమయంలో అప్పటి ప్రధాని వాజపాయి రూ.1300కోట్లు ఈక్విటీ ప్రకటించడంతో ఖాయిలా పరిశ్రమ నుంచి ఉక్కు కర్మాగారం బయటపడింది. అనేక ఒడిదిడుకులను ఏదుర్కొని నేడు అత్యున్నత ఉక్కు ఉత్పత్తి కేంద్రంగా విరాజిల్లుతు దేశానికే తలమానికంగా నిల్చింది. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పుంతలు తొక్కుతూ మిని రత్నగా ఉన్న విశాఖ ఉక్కుకర్మాగారం నేడు నవరత్నా స్థాయికి చేరుకుంది.

ఉక్కులో సంస్థకు సంబందించిన 17వేల ఉద్యోగులతో పాటు, సుమారు 15వేల ఒప్పంద కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. సొంత గనులు లేక నష్టాల కొంత నష్టాన్ని చవిచూస్తున్న ఉక్కు సొంతగనులు ఏర్పాటు చేస్తే మరింత లాభాల దిశగా పయనించే అవకాశం మెండుగా ఉంది. ఆస్ట్రేలియా, జపాన్, జర్మనీ, దుబాయ్, అమెరికా, సింగపూర్ తదితర దేశాలకు 80శాతం ఉక్కు ఉత్పత్తులను ఎగుమతులను చేయడంద్వారా అంతర్జాతీయంగా ఇతర కర్మాగారాలకు పోటీగా నిలుస్తుంది. ఎన్నో ప్రశంసలు, అవార్డులను సొంతంచేసుకుంటూ ముందంజలో కొనసాగుతుంది. ముఖ్యంగా పి.ఎం.ట్రోఫీ, బెస్ట్ సి.ఈ.ఓ విశ్వకర్మ, శ్రమవీర్ లాంటి అత్యుత్తమ పురస్కారాలతో ఉక్కు కర్మాగారం దేశానికి వన్నితెస్తూ ఉక్కురంగంలో ఉరకలు వేస్తూ ముందంజలో కొనసాగుతుంది.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com